

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 23 | డిసెంబర్ | 2025 | పేజీలు : 22


కొలువు దీరిన

కొత్త పంచాయతీ పాలక వర్గాలు

రెండేళ్ల తరువాత గ్రామ సచివాలయాలకు కొత్త కళ

కార్యాలయ బోర్డులో పాలక మండలి వివరాలు

# పల్లెల్లో సందడి

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 22, మేజర్ న్యూస్:** రెండేళ్ల అనంతరం కొత్త పాలకులు కొలువుదీరడంతో పలెల్లో సందడి నెలకొంది. సోమవారం కొత్త పంచాయతీ పాలక వర్గాలకు ఘన స్వాగతం పలికి ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు.కొత్తగా పాలక వర్గం తమ పరిపాలనను ప్రారంభించేందుకు అనువుగా అధికారులు గ్రామ సచివాలయాలను తీర్చిదిద్దారు. భవనాలకు రంగులతో పాటు కొత్తగా కుర్చీలు, పాలక వర్గాల సభ్యుల వివరాలను భవనాల గోడల పై రాయించారు. కొన్ని మిగతా 2లో..

---

మహిళపై అఘాయిత్యానికి పాల్పడ్డ

## రైస్ మిల్ వర్కర్

బీహార్ కార్మికుల పాడు బుద్ధి

మహిళపై దారుణానికి ఒడిగట్టిన బీహార్ దుండగుడు

గ్రామంలో నెలకొన్న ఉద్రిక్త వాతావరణం

పోలీసుల అదుపులో బీహార్ కార్మికులు

2లో



ఏసీపీతో సహా ఇన్స్పెక్టర్, ఎస్ఐలను సస్పెండ్ చేసిన డీజీపి

2లో

కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య

## కుర్చీలతో కొట్లాట



3లో

పేద విద్యార్థుల ఆకలి తీరుస్తున్న

## అక్షయ పాత్ర సేవలు అనిర్వచనీయం

ఆకలితో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదన్న సంస్థ సేవలు భేష్

దేశంలో 16 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాలలో అక్షయపాత్ర సేవలు

రాష్ట్ర దేవాదాయ, అటవి, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

ఎనుమాముల ప్రాంతం లో అక్షయ పాత్ర సెంట్రల్ హబ్ లో అధునాతన యంత్రాలను ప్రారంభించిన మంత్రి



2లో

సూర్య

మంగళవారం | 23 | డిసెంబర్ | 2025

# పేద విద్యార్థుల ఆకలి తీరుస్తున్న అక్షయ పాత్ర సేవలు అనిర్వచనీయం



వరంగల్, డిసెంబర్ 22 ,మేజర్ న్యూస్ సూర్య: పేద విద్యార్థుల ఆకలి తీరుస్తున్న అక్షయ పాత్ర సేవలు అనిర్వచనీయమని రాష్ట్ర దేవాదాయ, అటవి, శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం ఎనుమాముల ప్రాంతం లో ఇస్కాన్ అక్షయ పాత్ర ఆధ్వర్యం లో సామాజిక సేవా కార్యక్రమంలో భాగం గా హెచ్ డి బి సహకారం తో అధునాతనంగా ఏర్పాటు చేసిన వంటశాల యంత్రాలను మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు.ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ ఇస్కాన్ సేవా సంస్థ ఎనుమాముల ప్రాంతంలో నూతనం గా ఏర్పాటు చేసిన కిచెన్ యంత్రాల ప్రారంభోత్సవానికి ఆహ్వానించడం జరిగిందని, ప్రపంచ వ్యాప్తం గా ఇస్కాన్ అంటే తెలియని వారు ఉండరని అన్నారు. అంతర్జాతీయ స్థాయి లో పేరు ప్రతిష్ఠలు పొందిన ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ అని కృష్ణ చైతన్యాన్ని విశ్వ వ్యాప్తం చేయడానికి ఏర్పడిందని తెలిపారు. అనేక విద్యా సంస్థలను సంస్థ నడుపుతుందని హరే కృష్ణ సంకీర్తన ఉచిత ప్రసాద వితరణ ఎంతో ప్రసిద్ధి చెందినదని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో వీరు నిర్మించిన ఆలయాలు ఎంతో ప్రతిష్ట పొందాయని అక్షయ పాత్ర ఫౌండేషన్ ఇస్కాన్ కు అనుబంధం గా పని చేస్తుందని తెలిపారు. ఈ సంస్థ బెంగుళూరు కేంద్రం గా ప్రారంభించబడి ఆకలి కారణం గా ఏ బిడ్డ చదువుకు దూరం కాకూడదు అనే ఉన్నత లక్ష్యం తో ప్రారంభించారని, నగరం లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా నాణ్యమైన రుచికరమైన వేడి ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద మధ్యాహ్న భోజన పథకాన్ని నడుపుతున్న అతిపెద్ద సంస్థ అని అన్నారు. కేంద్రీకృతంగా ఏర్పాటు చేయబడిన వంటశాలలో వండడం ద్వారా లక్షలాదిమంది పిల్లలకు భోజనాన్ని అందిస్తున్నారని, గంటలో 40 వేల చపాతీ లను తయారు చేసే యంత్ర సామాగ్రి వీరి వద్ద ఉందని పేర్కొన్నారు. భారతదేశంలో 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్న 22 వేల ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు ప్రతిరోజు 20 లక్షల పైచిలుకు విద్యార్థులకు ఆహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. భారత ప్రభుత్వం ఆయా రాష్ట్రాల సహకారంతో నడుస్తున్నాయని, ఒక సంఘటన లో వీధి కుక్కలు పిల్లలు ఆహారం కోసం కొట్లాడుకోవడం చూసి చలించిపోయి ఈ సంస్థకు అంకురార్పణ చేయడం జరిగిందని అన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా అవసరార్థులకు ఆహారాన్ని అందించడంతోపాటు కృష్ణ భక్తిని పిల్లలలో నింపడానికి సంకల్పించడం వారి దార్శనికత కు నిదర్శనం అని అన్నారు. హరే రామ హరే కృష్ణ అంటే తెలియని వారు ఉండరని తెలిపారు. చాలామంది విదేశీయులు ఇక్కడికి వచ్చి సేవలు అందిస్తారని, ఈ ప్రాంతంలో కిచెన్ యంత్ర సామాగ్రి ఏర్పాటు కు సహకారం అందించిన హెచ్ డి బి యాజమాన్యాన్ని ఈ సందర్భం గా మంత్రి అభినందించారు. అక్షయ పాత్ర



ఫౌండేషన్ వారు హైదరాబాద్ లో కిచెన్ ఏర్పాటు కు స్థలం అడిగిన నేపథ్యం లో 2 ఎకరాలు కేటాయించడం జరిగిందని ఇలాంటి మంచి కార్యక్రమాల కోసం ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. ఇట్టి ఏర్పాటు కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు, మేయర్ కు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ సెంట్రలైజ్డ్ హైజినిక్ అధునాతన వంటశాలను ఏర్పాటుచేసి ఆహారాన్ని అందించేలా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపారని పౌష్టికాహారం తో కూడిన ఆహారాన్ని ఇవ్వాలనే సంకల్పంతో కిచెన్ ను ఏర్పాటు చేయడం సంతోషం గా ఉందని తెలిపారు. మిల్లెట్స్ తో పాటు పిల్లందరికి ఆహారాన్ని అందించడానికి శ్రీకారం చుట్టారని, అన్నపూర్ణ పథకం కింద నిరు పేద వర్గాలకు గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక శాసనసభ్యుల ఆదేశం మేరకు అన్నపూర్ణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మార్కెట్ అవసరాల కోసం అనేకమంది పేద రైతులు వస్తుంటారని వారికి ఆహారాన్ని అందించాలని ఉద్దేశంతో ఈ ప్రాంతంలో రూ. 5 భోజనాన్ని అందించడానికి అన్నపూర్ణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. స్లం ప్రాంతాలు, రైల్వే స్టేషన్ లు బస్ స్టాండ్ లు కోర్టు



ఆవరణ జడ్ పి కార్యాలయ ప్రాంతాల్లో అన్నపూర్ణ కేంద్రాలు ఏర్పాటు చేశామని మేయర్ తెలిపారు. వర్ధన్న పేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే విధంగా అక్షయ ఫౌండేషన్ వారు పనిచేస్తున్నారని మంత్రి తెలిపినట్టు బలహీన వర్గాల ఆకలిని తీర్చడానికి ఆహారాన్ని అందించడం ఆహ్వానించదగ్గ పరిణామం అని అన్నారు. సి ఎస్ ఆర్ ఫండ్ లో భాగం గా కిచెన్ ఏర్పాటు చేయడానికి హెచ్ డి బి సి నుండి నిధులు అందించడం జరిగిందని ఇందులో స్టెరిలైజ్డ్ యంత్రాలను ఉపయోగిస్తారని వంట ప్రక్రియ యావత్తు యంత్రాల ద్వారా జరుగుతుందని దీని వల్ల హైజీనిక్ కు అవకాశం ఉంటుందని తెలిపారు. మంత్రి ,తన యొక్క నియోజక వర్గాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పిల్లల కోసం ఆహారాన్ని ఇక్కడి నుండే సరఫరా చేస్తారని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## పల్లెల్లో సందడి

మొదటి పేజీ తరువాయి..

పంచాయతీలో ర్యాలీలు, డప్పు చప్పుళ్లతో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించగా అధికార కాంగ్రెస్ ముందంజలో ఉంది. ప్రతి పక్ష బీఆర్ఎస్ సైతం హోరా హోరీ గా పోరాడింది. బీజేపి పట్టు కోసం ప్రయత్నించింది. కొత్తగా పాలక వర్గం తమ పరిపాలనను ప్రారంభించేందుకు అనువుగా గ్రామ సచివా ల యాలను తీర్చి దిద్దారు. రెండేళ్ల పాటు పంచాయతీల్లో ప్రత్యేక పాలన కొనసాగినప్పటికి సమస్యలు పేరుకుపోయి పాలన అస్తవ్యస్తంగా మారిం దని కొత్త సర్పంచుల రాకతో ఇక సమస్యలు తీరినట్లేనని ప్రజలు ఆశాభా వం వ్యక్తం చేస్తుండగా అభివృద్ధి పనుల్లో వేగం పెరగనుందని అధికారు లు పేర్కొంటున్నారు. గడిచిన కాలంలో స్థానిక పాలకులు లేక బోసి పోయిన గ్రామ సచివాలయాలకు కొత్త కళ సంతరించుకుంది. భవనాలకు రంగులు వేయించి , విద్యుత్ దీపాలతో కళకళలాడేలా చేశారు. కార్యద ర్శులు కావాల్సిన సామాగ్రిని ఏర్పాటు చేశారు.

## ఏసీపీతో సహా ఇన్స్‌స్పెక్టర్, ఎస్ఐలను సస్పెండ్ చేసిన డీజిపి

హనుమకొండ, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: గతంలో వరంగల్ ఏసీపీ గా విధులు నిర్వహించిన నందిరాం నాయక్ తో పాటు ప్రస్తుతం సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ గోపి, ఎస్. ఐ విఠల్ ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పోలీస్ డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. వీరు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసే సమయంలో మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో తప్పుడు కేసులు నమోదు చేసినట్లుగా ఫిర్యాదు రావడంతో దీనిపై విచారణ జరిపి అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ ముగ్గురు పోలీస్ అధికారులను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

## మహిళపై అఘాయిత్యానికి పాల్పడ్డ రైస్ మిల్ వర్కర్

ఇనుగుర్తి, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య):తన సొంత పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న ఓ మహిళ(48) పై శ్రీనివాస ఆగ్రో రైస్ మిల్ లో కూలి పని చేస్తున్న బీహార్ కార్మికుడు అఘాయిత్యానికి పాల్పడ్డ ఘటన మండలంలోని ఓ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇనుగుర్తి మండలం లోని ఓ గ్రామానికి చెందిన మహిళ (48) తన పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న క్రమంలో పక్కనే ఉన్నటువంటి శ్రీనివాస ఆగ్రో రైస్ మిల్ లో కూలీలుగా పని చేస్తున్న బీహార్ వలస కార్మికుడు మద్యం మత్తులో మహిళపై దాడి చేసి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. మహిళ ప్రతిఘటించి అరవడంతో చుట్టుపక్కల వారు సంఘటన స్థలానికి చేరుకొని దుండగున్ని అదుపులో తీసుకొని దేహశుద్ధి చేశారు. దీంతో గ్రామస్తులంతా ఆందోళన చేపట్టి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దుండగుడితోపాటు శ్రీనివాస ఆగ్రో రైస్ మిల్లులో కూలి పని చేస్తున్న 18 మంది బీహార్ వలస కార్మికులను అదుపులో తీసుకొని విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్ కు తరలించారు. బాధితురాలికి తీవ్ర



గాయాలవడంతో చికిత్స నిమిత్తం మహబూబాబాద్ లోని ఓ ఆసుపత్రికి తరలించారు. విచారణ అనంతరం నిందితుల పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఇనుగుర్తి ఎస్ఐ కరుణాకర్ అన్నారు.





# అభివృద్ధిని చూసి వరి కోలు ప్రజలు భారత రాష్ట్ర సమితికి భారీ మెజార్టీ అందించారు



నడికుడ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలంలో వరి కోలు గ్రామంలో గత పది సంవత్సరాల క్రితం ఎలాంటి అభివృద్ధి చెందకుండా నిర్లక్ష్యంగా పాలకులు వదిలేసారని తనకు ఎలాంటి పదవిలేకున్నా గ్రామంలో కోట్లాది నిధులతో అభివృద్ధి చేశానని గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి సర్పంచ్ అభ్యర్థి చిట్టి కుమారస్వామి వార్డ్ మెంబర్లను భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించి వరికోలు గ్రామం టిఆర్ఎస్ అడ్డా అని నిరూపించారని వరంగల్ ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకారం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో భారీ ర్యాలీ మహిళలు కోలాటం డోలు డప్పు చప్పులతో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్తులు స్వాగతం పలికారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు వరికోలు గ్రామాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది నిధులు తీసుకొని వచ్చి గ్రామంలోని ప్రతి వాడలో సిసి రోడ్లు నిర్మాణం చేశానని తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 105 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేయించా మనీ డబుల్ బెడ్ రూమ్లు నిర్మించేందుకు అవసరమైన భూమిని గ్రామస్తులు ఎవరు విరాళంగా ఇవ్వకపోవడంతో తన సొంత డబ్బుల నుండి భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఎవరు ఊహించని విధంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్మించా లని కార్యాలయానికి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు రాకపోవడంతో తన సొంత 23 లక్షలు కాంట్రాక్టర్కు చెల్లించా లని గ్రామస్తులకు గుర్తు చేశారు. వరి



**10 సంవత్సరాల క్రితం వరికోలను**

**ఇప్పుడు అభివృద్ధి చెందిన గ్రామాన్ని చూడండి**

**ప్రతివాడలో సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తా**

**గ్రామస్తులకు ఉచితంగా హైదరాబాదు నిమ్స్ హాస్పిటల్లో ఆపరేషన్ చేయిస్తా**

**వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**



కోలు గ్రామంలో నిర్మాణం అవుతున్న కమ్యూనిటీ హాల్ పూర్తిస్థాయిలో పనులు పూర్తిచేసి గ్రామస్తులకు ఫంక్షన్లు ఇతర కార్యక్రమాలు చేసుకునేందుకు ఉచితంగా అందజేసిరెండు నెలల్లో పూర్తిస్థాయిలో పనులు పూర్తిచేసి గ్రామస్తులకు ఫంక్షన్లు ఇతర కార్యక్రమాలు చేసుకునేందుకు ఉచితంగా అందజేయున్నట్లు అందజేయున్నట్లు ఆయన తెలిపారు. కొద్దిరోజుల్లోనే వరి కోలు గ్రామంలో 3000 మంది గ్రామస్తులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తామని అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు చేయిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న ప్రతి వాడలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గ్రామాలలో శాంతిభద్రతలు ఉండేందుకు ఏర్పాటు చేస్తానని తెలిపారు. వరి కోలు గ్రామస్తులు ఎవరైనా అనారోగ్యం పాలై చికిత్సలు అవసరం ఉన్నవారికి హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్లో తన సొంత డబ్బులతో ఉచితంగా వైద్యం చేయిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ కిట్ పథకాన్ని అమలు చేసేదని తమ సొంత నిధులతో పుట్టిన ప్రతి చిన్నారి కెసిఆర్ కిట్టు అందిస్తానని తెలిపారు. రాబోవు రోజుల్లో వరికోలు గ్రామస్తుల సహకారంతో జిల్లాలో ఎమ్మెల్యేగా గెలుపొంది వరి కోల్ ఆదర్శ గ్రామమని నిరూపిస్తానని ఆయ అన్నారు. భారీ మెజార్టీతో గెలిచిన సర్పంచ్ సర్పంచ్ వార్డ్ సభ్యులు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలని ప్రజల సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తుల మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు పెన్షన్లు రైతు భరోసా తో పాటు ప్రభుత్వం నుండి అందే ప్రతి పథకం పనిచేయాలని ఆయన కోరారు. సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని పర్యవేక్షించి వారికి తగు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య కుర్చీలతో కొట్లాట



చెన్నారావుపేట, డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండల కేంద్రంలో నూతన సర్పంచ్ ప్రమాణస్వీకారానికి ముందే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య కుర్చీలతో కొట్లాట జరిగింది . సర్పంచ్ స్థానం బీఆర్ఎస్, ఉప సర్పంచ్ కాంగ్రెస్ కి దక్కగా, ప్రమాణస్వీకారానికి ముందే ఇరుపార్టీల నాయకులు ఒకరిపై మరొకరు దాడులకు దిగారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి సంబంధించిన పాటలు డీజేలో ఎందుకు వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకుడు వనపర్తి శోభన్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో బీఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకుల



మధ్య . మాటా మాటా పెరిగి కాంగ్రెస్ యువకుడు శోభన్, బీఆర్ఎస్ వార్డు సభ్యులు రమేష్ ఒకరిపై మరొకరు స్టేజ్ దగ్గర వేసిన కుర్చీలతో కొట్టుకోవడంతో కాంగ్రెస్ నాయకుడు శోభన్ కి తీవ్రంగా గాయాలయ్యాయి తల పగిలడంతో వెంటనే ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపించడం జరిగింది. పోలీసుల జోక్యం చేసుకొని ఇరువురి కట్టడి చేసి కార్యక్రమాన్ని పూర్తి చేశారు.




## ఆల్ ఇండియా దళిత్ యాక్షన్ కమిటీ హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా తంగెళ్ల నవీన్ రెడ్డి



పరకాల, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా నడికుడ మండలం నర్సక్కపల్లె గ్రామానికి చెందిన తంగెళ్ల నవీన్ రెడ్డి ని అల్ ఇండియా దళిత యాక్షన్ కమిటీ హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా నియ మించినట్లు ఆల్ ఇండియా యాక్షన్ కమిటీతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రత్నం శైలేందర్ తెలిపారు.తంగెళ్ల నవీన్ రెడ్డి గత కొంతకాలం నుండి అన్ని కులాల వర్గాల పేదలకు సమన్యాయం జరుగాలని పేదలను సామాజికంగా చైతన్యం చేస్తు, పేదవర్గాల అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం కనుక వారి ఆర్థిక ఎదుగుదల కోసం పని చేస్తున్నందున ఆయనను జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా నియామకమైన తంగెళ్ల నవీన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు పేదవాడు మరింత పేదవాడుగా ధనమంతుడు మరింత ధనవంతులు అవుతూండు తప్ప పేదరికం అలాగే ఉంటుందన్నారు. అభివృద్ధి అంటే రంగు గోడలు, అందాల మేడలు కాదు, పేదవాడి ఆర్థికాభివృద్ధే దేశాభివృద్ధి అన్న బారతరత్న రాజ్యాంగ నిర్మాత డ్కా బిఆర్ అంబేడ్కర్ చెప్పినమాట అక్షర సత్యం అన్నారు.కుల, మత, వర్గ, లింగ బేధం లేకుండా ప్రతిపౌరుడు అర్థంగా ఎదగాలని ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ ఓసి కి విద్య, ఉద్యోగ రాజికీయ రంగాలలో రిజర్వేషన్లు ఏర్పాటు చేసి, అన్ని కులాల వాళ్ళక సమన్యాయం చేయాలని తంగెళ్ళ నవీన్ రెడ్డి అన్నారం. నన్ను గుర్తించి నాకు జిల్లా అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అభ్యక్షులు రత్నం. శైలిందర్ కి, జాతియ అద్యక్షులు డాక్టర్ చినా రాము కి కృతజ్ఞతలు తెలిపారు.

## భరత్ అనే నేను...

## రాంపురంలో సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం




గీసుకొండ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య)భరత్ అనే నేను గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన నేను శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగానికి నిజమైన విధేయత కలిగి ఉంటానని,భారత దేశ సార్వభౌమత్వం, ఏకత్వాన్ని కాపాడు తానని ,తెలం గాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 దాని కింద రూపొందించిన నియ మాల ప్రకారం నా విధులు,బాధ్యతలను భయము, పక్షపాతము లేకుం డా నిష్టతో నిజాయితీతో నిర్వహిస్తానని ప్రమాణం చేస్తున్నా...అంటూ రాంపురం గ్రామ సర్పంచ్ రడం భరత్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు.గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని,వారం రోజుల్లో గ్రామంలో సీసీ రోడ్లు వేయిస్తానని,కొండా దంపతుల సహకారంతో గ్రామానికి ప్రత్యేక నిధులు తీసుకొస్తానని పేర్కొన్నారు.అవరసం అయితే సొంత నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి కేటాయిస్తానని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,ప్రత్యేక అధికారి కృష్ణవేణి,కార్యదర్శి ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రదేశాల సమాచారంపై పోటీల నిర్వహణ

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### పర్యాటక శాఖ పోస్టర్ల ఆవిష్కరణ



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 22 మేజర్ న్యూస్: పర్యాటక ప్రదేశాల సమాచారంపై పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో పర్యాటక బ్రోచర్ లను జిల్లా కలెక్టర్ రాహుల శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపర్యాటకశాఖ 100 ప్రదేశాలను వీకెండ్ డెస్టినేషన్ చేయడానికి ప్రోత్సాహికుల నుండి పర్యాటక ప్రాంతాలను పర్యాటక శాఖ వెబ్ సైట్లో అప్లోడ్ చేయడానికి ఈ పోటీలను నిర్వహిస్తుం దని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను ప్రాచుర్యం కల్పించే విధంగా 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా మూడు ఫోటోలు, 60 సెకండ్ల వీడియో 100 పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జనవరి 5లోగా గూగుల్ ఫామ్ లో https://FORMS.GLE/VVJB7NZWBUZ7WW.jy6 సమర్పించాలని సూచిం చారు. అందులో హైదరాబాద్ నుంచి కనెక్టివిటీ, వసతి తదితర వివరాలను తెలియజేయాలని సూచించారు. 50, 30, 20 వేల బహుమతి ఇస్తామ న్నారు. 10 మందికి కన్సోలేషన్ బహుమతులు అంద చేస్తామని, సంక్రాంతి రోజున కైట్ ఫెస్టివల్లో ఈ బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పర్యాటక అధికారి చిర్ర రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మిత్ర కార్పొరేషన్ నూతన కమిటీ ఎన్నిక



వరంగల్ టౌన్, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: మిత్ర కార్పొరేషన్ నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరంగల్ ఉర్సు, కడిపికొండ రోడ్డులోని సాయినాథ్ ఎంక్లేవ్ లో మిత్ర కార్పొరేషన్ జనరల్ బాడీ సమావేశం అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ అధ్యక్షతన జరిగింది. గత రెండు సంవత్సరాలకు సంబందించిన కార్యదర్శి నివేదికను ప్రధాన కార్యదర్శి నోముల సదానందం,ఆదాయ వ్యయాల నివేదికను కోశాధికారి కాసం రాజు సభ్యుల ముందు ప్రవేశ పెట్టగా కొన్ని సవరణలు ,సలహాలు, సూచనలతో ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ మాట్లాడుతూ 2010 సంవత్సరంలో ప్రారంభించిన మిత్ర కార్పొరేషన్ సభ్యుల సహకారంతో 15 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం శుభ పరిణామమన్నారు. ఆర్థిక అభివృద్ధికి కార్పొరేషన్ ఎంతగానో దోహద పడుతుందని, పొదుపుతో కుటుంబ అవసరాలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. రాబోయే కాలంలో సభ్యుల సలహాలు, సూచనలకు అనుగుణంగా కార్పొరేషన్ ను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లుతామని తెలిపారు. అనంతరం కార్పొరేషన్ సభ్యుడు కట్కూరి స్వర్జన్ రాజు ఎన్నికల అధికారిగా వ్యవహరించి సభ్యుల ఆమోదంతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీకి అధ్యక్షులుగా డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,ఉపాధ్యక్షులుగా జడల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా నోముల సదానందం,ఆర్గనైజింగ్ సెక్రటరీగా మాదారపు రాము,కోశాధికారిగా కాసం రాజు,కార్యవర్గ సభ్యులుగా దూదాటి శ్రీనివాసులు ,సరస్వతిభట్ల సతీష్ లు ఎన్నికయ్యారు. కార్పొరేషన్ బలోపేతానికి కృషి చేస్తామని నూతన కమిటీ అభిప్రాయపడింది. సభ్యుల సూచనలకు అనుగుణంగా పలు తీర్మాణాలను ఆమోదించారు.ఈ సందర్భంగా నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# వెంకటాపురం మండల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగాతాటి సరస్వతి ప్రమాణ స్వీకారం

### ఎమ్మెల్యే అండతో సమగ్ర అభివృద్ధి చేస్తానని హామీ



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్ : నమ్ముకున్న నాయకులు, అండగా నిలిచిన పార్టీ యంత్రాంగం, పని చేస్తూ ప్రజల మధ్య నిలిచే స్వభావం, అంది వచ్చిన అవకాశాలను ఒడిసి పట్టుకుని ముందుకు సాగే వ్యూహం ఆమెను గెలుపు తీరాలకు చేర్చాయి. దశాబ్దాల పాటు క్రియాశీల రాజకీయాల్లో ఉంటూ ప్రజల మధ్యలో నిలిచిన ఆమెను



వెంకటాపురంమేజర్ గ్రామపంచాయతీ పదవి ఎట్టకేలకు ఆమెను వరించింది. ఎస్టి స్థానానికి కేటాయించిన సర్పంచ్ పదవికి ఎస్టి బిడ్డగా ఉన్న తాటి సరస్వతి ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు అండదండలతో కాంగ్రెస్ నాయకులం దరినీ సమన్వయం చేసుకొని ముందుకు సాగి ఎన్నికల బరిలో విజేతగా నిలిచింది. ప్రత్యర్థి పార్టీలో నెలకొన్న అనైక్యతను పసిగట్టి సొంత పార్టీలో భిన్నమైన అభిప్రాయాలు రాకుండా జాగ్రత్త పడి వెంకటాపురం మేజర్ గ్రామ పంచాయితీలో 14 వార్డులకు గాను 8 వార్డు స్థానాలను కైవసం చేసుకుని ప్రత్యేకతను చాటుకున్నారు .మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికయ్యారు. సోమవారం సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు క్రమంలో మాట్లాడుతూ వెంకటాపురం ఎమ్మెల్యే అండదండలతో, అధికార పార్టీ నాయకుల సహకారంతో అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజలు తనపై విశ్వాసంతో ఆదరించి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపులో సహకరించిన కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు చాటుకున్నారు. మండల కేంద్రంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని, అవసరమున్న చోట సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు పంచాయతీ సెక్రటరీ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వాసెక్టమి శస్త్ర చికిత్సలు

### మగవారు కుటుంబ నియంత్రణ పద్ధతి పాటించేందుకు సహకరించాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు



ఏటూరునాగారం,డిసెంబర్ 22,మేజర్ న్యూస్ సూర్య: కుటుంబ నియంత్రణ పద్ధతి పాటించేందుకు మగవారు ముందుకు రావాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు,తల్లి ఆరోగ్యం పోషకాహార జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్ సమన్వయంతో వాసెక్టమి శస్త్ర చికిత్సల పక్షోత్సవ సందర్భంగా సోమవారం సామాజిక ఆరోగ్య కేంద్రం ఏటూరునాగారం నందు పురుషులకు వాసెక్టమి శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొయ్యూరు వైద్యాధికారిణి డాక్టర్ సుమలత తెలిపారు .కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ కుటుంబ ఆరోగ్యం, సంతోష కరమైన జీవితం కావాలంటే పురుషుల భాగస్వామ్యం ఎంతైనా ఉంటుందని, కుటుంబ నియంత్రణలో మగవారు ముందుకు వచ్చి శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతిని పాటించాలన్నారు. గ్రామాలలో కుటుంబ నియంత్రణ,తాత్కాలిక పద్ధతులపై అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.కుటుంబ నియంత్రణ (వాసెక్టమి) శస్త్ర చికిత్సను 21మందికి నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా తల్లి ఆరోగ్య, పోషకాహార ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్, జిల్లా పిల్లల ఆరోగ్య, వ్యాధినిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ రణధీర్ డెమో సంపత్, మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, రొయ్యూరు సూపర్వైజర్ గంగ,ఆరోగ్య కార్యకర్తలు జైలు బాబు, నాగేశ్వరరావు ఆదిలక్ష్మి భాగ్యమ్మ, పావని,సమ్మక్క సుగుణావతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# వస్తు ఎంపికలో మహిళలే కీలకం




వరంగల్, డిసెంబర్ 22 మేజర్ న్యూస్ ( సూర్య): వస్తువుల ఎంపికలో పురుషుల కన్నా మహిళలే కీలకమని, కొనుగోలు సమయంలో మోసపోకుండా ఉండేందుకు మహిళలు తగు జాగ్రత్తలు పాటిస్తున్నారని వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమిషన్ చైర్మెన్ (జడ్జి ) నాగరాజు వెల్లడించారు. జాతీయ వినియోదారుల వారోత్సవాలను పురస్కరించుకొని వరంగల్ ఎల్బీనగర్ లోని పద్మావతి మహిళా కళాశాలలో వినియోగదారుల సదస్సును సోమవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆకుల సంపత్ అధ్యక్షతన జరిగింది. విశిష్ట అతిథులు గా కమీషన్ సభ్యులు శ్రీ రాజా రెడ్డి, దక్షిణాది రాష్ట్రాల సమాఖ్య(సి) సెక్రటరీ జనరల్ మొగిలిచెర్ల సుదర్శన్, జాతీయ సమాఖ్య(సిసిఐ)రాష్ట్ర ఉపాధ్యక్షులు హైకోర్టు న్యాయవాది యం.యశ్వంత్ కుమార్, బూర్గుపల్లి శ్రవణ్ కుమార్, న్యాయ సలహాదారు రంగరాజు ఆనంద రావు, జెయింట్ సెక్రటరీ, రావుల రంజిత్ కుమార్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ లు వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కమిషన్ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం 1986 , 2019 ల ననుసరించి ఆరు హక్కులు కల్పించబడ్డాయన్నారు. ఈ హక్కుల




## వినియోగదారుల సదస్సులో చైర్మన్ నాగరాజు



ద్వారా ప్రతి వినియోగ దారుడు వస్తు సేవల ద్వారా జరిగే నష్టాల పై నష్టపరిహారం పొందే హక్కు, న్యాయం,రక్షణ పొందే హక్కుల తో పాటు వినియోగ విద్యను, ప్రాతినిధ్యాన్ని పొందే హక్కులు లభించాయని, అందులో భాగంగానే వినియోగ విద్యా హక్కు పొందుతున్నామని వివరించారు. నాగరాజు మాట్లాడుతూ మహిళలు తెలివైన వినియోగదారుల నీ,పురుషులకన్నా ఎంపికలో,నాణ్యత పరిశీలనలో పురుషులకన్నా క్షుణ్ణంగా పరిశీలిస్తారని అధ్యయనం లో తేలిందన్నారు, కుటుంబంలో మహిళా నిశిత పరిశీలన ఆ కుటుంబానికి రక్ష అన్నారు. కొనుగోలులో మోసపోకుండా చైతన్య పడడమే మొదటి విజయమని తదుపరి మాత్రమే వినియోగదారుల కోర్టులు రక్షగా ఉంటాయన్నారు. జిల్లా కమీషన్ కోటి రూపాయల నష్టపరిహారం వరకు, రాష్ట్ర కమీషన్ లో పదికోట్ల వరకు ,జాతీయ స్థాయిలో పదికోట్ల పైనుండి నష్టపరిహారం కొరకు ఫిర్యాదు చేయొచ్చన్నారు, 2019 చట్టం భారత ప్రభుత్వం మరింత పటిష్టంగా తయారు చేసిందని ఆన్లైన్ కొనుగోలు మోసాలు సైతం అనగా వినియోగదారుడు ప్రత్యక్షంగా కొనుగోలులో పాల్గొనక పోయిన ఈ చట్ట పరిధి లో చేర్చిందన్నారు. నేటి బాలికలే రేపటి మంచి వినియోగదారులుగా మారాలని కోరుతూ పాల్గొన్న అందరితో అవగాహన ,హక్కులు మరియు బాధ్యతల పై ప్రతిజ్ఞ చేయించారు. విశిష్ట అతిథి మొగిలిచర్ల సుదర్శన్ మాట్లాడుతూ ఈ హక్కుల పై మరింత విస్తృత ప్రచారం,చైతన్యము గ్రామీణ స్థాయిలో కల్పించడానికి జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం డిసెంబర్ 24 నుండి మార్చి 15 వరకు దేశం లోని అన్ని రాష్ట్రాలను కలుపుతూ జాతీయ సమాఖ్య చైర్మన్ డా.అనంత శర్మ నేతృత్వం లో 'భారత యాత్ర ' డిల్లీ నుండి ప్రారంభమవు తుందన్నారు. తెలంగాణలో జనవరి 30 2026 లో ఈ యాత్ర ప్రవేశిస్తుంద న్నారు . యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్య అతిథి కమీషన్ చైర్మన్ ఈ కార్యక్రమం లో వినియోగదారుల ప్రతినిధులు మురహరి కార్తీక్, రాజేష్, న్యాయవాదులు రాయబారపు భిక్షపతి, బండి అనిల్ కుమార్, హర్షం మృదుల , కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## మేడారం దేవాలయ గద్దెల ప్రాంగణ రాతి స్తంభాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



తాడ్వాయి డిసెంబర్ 22మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారమ్మ దేవాలయ గద్దెల ప్రాంగణ రాతి స్తంభాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సోమవారం పరిశీలించారు. ఆలయ గద్దెల రాతి స్తంభాల ఆర్కిటెక్చర్ శివ నాగిరెడ్డి రాతి రాతి స్తంభాల భాగంలో పై భాగంలో అమర్చబడే రాతి చిహ్నాల వివరాలను కలెక్టర్ వివరించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని , రాతి స్తంభాల నిర్మాణంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సంబంధిత గుత్తేదారులను అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్ , డిప్యూటీ తాహసిల్దార్ సురేష్ బాబు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 22 ,మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ.లు, ఎ. ఈ. ఆర్. ఓ. లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్, స్మాల్ ఫోటోగ్రాఫ్, ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని అన్నారు.ఈ ప్రక్రియ జనవరి, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ లు, ఆర్డీ ఓ లు, తహసీల్దార్ లు పాల్గొన్నారు.



# ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ జనవరి 13 లోగా పూర్తి చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 22 మేజర్ న్యూస్: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను జనవరి 13 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.సోమవారం హైదరాబాద్ నుండి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలు, ఓటరు మ్యాపింగ్ తదితర అంశాలపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఎలక్టర్ మ్యాపింగ్ను సమర్థవం తంగా చేపట్టాలని, ఓటరు జాబితాల్లో ఉన్న డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను జాగ్రత్తగా గుర్తించి సరిచేయాలని సూచించారు.బ్లర్ ఫోటోలు ఉన్న ఓటరు ఎంట్రీలు, ఒకే వ్యక్తికి సంబంధించిన సమానమైన వివరాలతో ఉన్న డూప్లికేట్ ఎంట్రీలను తప్పనిసరిగా పరిశీలించి సవరణలు చేపట్టాలని, ఓటరు జాబితా పూర్తిగా ఖచ్చితమైనదిగా, విశ్వసనీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆ యన ఆదేశించారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలని, నిర్దేశిత గడువులోగా అన్ని దశలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ అంశాలను అత్యంత ముఖ్యమైనవిగా పరిగణించి అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు.అనంతరం జిల్లా




ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని రెండు.నియోజకవర్గాల పురోగతిని గణాంకాల ఆధారంగా సమీక్షించారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు, సమానమైన వివరాలు, బ్లర్ ఫోటోలు వంటి లోపాలను సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో స్వీకరించిన దరఖాస్తులు, ఎంట్రీలు, సవరణలు, తొలగింపులు నవీకరణల వివరాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా నమోదు చేయాలని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని, ఫీల్ స్థాయిలో తనిఖీలు వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సూపర్ వైజర్లు, బూతు స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఓటరు జాబితా రూపొందించాలని స్పష్టం చేశారు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి పౌరునికి ఓటు హక్కు అందేలా చర్యలు తీసుకోవాలని తద్వారా జిల్లాలో ప్రజాస్వామ్య ప్రక్రియ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. సూపర్ వైజర్లు కు లక్ష్యం నిర్దేశించాలని ఆదేశించారు. ప్రతి రోజు నివేదికలు అందచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి



**సమిష్టి కృషితో ముందుకు వెళ్లాలి**


**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురం సర్పంచ్ రాధిక శ్రీనివాస్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే**







గణపురం,డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని సమిష్టి కృషితో ముందుకు వెళ్లాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన కట్కూరి రాధిక శ్రీనివాస్ ల పదవి ప్రమాణ స్వీకారోత్సవానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ లతో పాటు పాలకమండలిని ఎంపీడీవో ఎల్ భాస్కర్ ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో మనల్ని గెలిపించారని వారి సమస్యలను పరిష్కరిస్తూ నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపాలని సూచించారు. గణపురం మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం నూతన పాలక వర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ లతో పాటు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, పంచాయతీ కార్యదర్శి విజేందర్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, బోనాల రాజమౌళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.









## రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా

# ఉమ్మడపల్లి (జి) గ్రామాన్ని తీర్చిదిద్దుతా



**సర్పంచ్ అన్నం స్వప్న రాణి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎంపీ కడియం కావ్య సహకారంతో గ్రామాభివృద్ధి**

**గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీల ఏర్పాటు**

**యువత మహిళలు గ్రామ అభివృద్ధి లో భాగ్య స్వాములు కావాలి**

**పదవి బాధ్యతలు చేపట్టిన స్వప్న రాణి బ్రహ్మారెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన గ్రంథాలయ చైర్మన్ రాంబాబు**


జఫర్ ఘడ్, డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలోని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తమడ పల్లి జి గ్రామ సర్పంచ్ అన్నం స్వప్న రాణి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి లు అన్నారు. సోమవారం గ్రామ నూతన సర్పంచ్ గా స్వప్న రాణి బ్రహ్మారెడ్డి, పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యత స్వీకరించారు. అనంతరం గ్రామ బుద్ధి కమిటీ చైర్మన్ గా అన్నం బ్రహ్మారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 12వేల గ్రామపంచాయతీలలో తమ్మడపల్లి జి గ్రామాన్ని ఒక గుర్తింపు తీసుకువచ్చేలా ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య సహకారంతో కృషి చేస్తానని అన్నారు. గ్రామ సమస్యలపై ప్రత్యేకంగా కమిటీలు వేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయకుండా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఇలాంటి సమస్యలైనా పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు. గ్రామంలో యువత మహిళా సంఘాలు గ్రామ అభివృద్ధిలో భాగ్యస్వామ్యం కావాలని తమకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ రాంబాబు సర్పంచ్ అన్నం స్వప్న రాణి బ్రహ్మారెడ్డి దంపతులను, నూతన పాలకవర్గాన్ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హరీష్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## కోటగుళ్లలో సర్పంచ్ దంపతుల పూజలు

గణపురం రూరల్, డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం నూతనంగా ఎన్నికైన గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులు స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా గణపతి నందీశ్వరుడు గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఘనంగా సన్మానించి వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.





## గ్రామ అభివృద్ధికి పాటుపడతా

### కొనయమాకుల సర్పంచ్ - వజ్ర రాజు

### ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్,వార్డు సభ్యులు

గీసుగొండ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య)గ్రామ అభివృద్ధి లక్ష్యంగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కొనయమాకుల గ్రామ సర్పంచ్ వజ్ర రాజు తెలిపారు.సోమవారం మండలంలోని కొనయమాకుల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రత్యేక అధికారి గీసుకొండ తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్, గ్రామ కార్యదర్శి హేమలత సమక్షంలో సర్పంచ్,వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా కొలువుదీరిన సర్పంచ్, వార్డు సభ్యులను అధికారులు,స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వజ్ర రాజు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆశీస్సులతో గ్రామ సర్పంచ్ గా తనను గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని,గ్రామ అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణం,డ్రైనేజీ సమస్యల పరిష్కారం,హిందూ స్మశాన వాటిక చుట్టూ ప్రహారీ నిర్మాణం,గ్రామానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి యస్.ఆర్.యస్.పి.భూమి ఒక ఎకరం కేటాయించడం,పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణం చేపడతామని సర్పంచ్ వజ్ర రాజు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ పీసాల రాజేశ్వరరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# గీసుగొండను ఆదర్శ గ్రామంగా చేస్తా

- గ్రామంలో కోతులు,కుక్కల బెడద ఉండదు
- పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధికి కలసి రావాలి
- ఏబీఆర్ ట్రస్టు ద్వారా ఇళ్లు లేని వారికి రూ.3లక్షల సాయం
- సర్పంచ్ - వీరగోని రాజ్ కుమార్
- ప్రమాణస్వీకారం చేసిన సర్పంచ్,వార్డు సభ్యులు





గీసుగొండ డిసెంబర్ 22 మేజర్ న్యూస్(సూర్య): గీసుగొండ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని సర్పంచ్ వీరగోని రాజకు మార్ అన్నారు.సోమవారం గీసుగొండ మండల కేంద్రంలో సర్పంచ్,వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది.కొండా వర్గం నుండి గెలుపొందిన సర్పంచ్ వీరగోని రాజకుమార్,వార్డు సభ్యులు గ్రామంలో డప్పు చప్పుళ్ళ మధ్య ర్యాలీగా గ్రామపంచాయతీ వరకు కార్యకర్తలతో కలసి బయలుదేరారు.గ్రామ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, ప్రజా సేవకులు అల్లం బాలకిశోర్ రెడ్డి సతీమణి స్వప్నా దేవి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గీసుగొండ ఎంపీడీవో కృష్ణవేణి,పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ సమక్షంలో సర్పంచ్,వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ వార్డు సభ్యులను అధికారులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,పలు పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గ్రామ సర్పంచ్ వీరగోని రాజకుమార్ మాట్లాడుతూ గీసుగొండ గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం ప్రజలు తనకు ఇచ్చారని,400 పై చిలుకు ఓట్ల భారీ మెజారిటీతో తనను గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని,పార్టీలకతీతంగా అందరూ కలసి రావాలని పేర్కొన్నారు.గ్రామంలో కోతులు,కుక్కల బెడద ఎక్కువ ఉండటంతో సొంత నిధుల నుండి15 రోజుల్లో గ్రామంలో కోతులు లేకుండా చేస్తానని తెలిపారు.ఇండ్లు,పెన్షన్ విషయంలో ఎవ్వరికి భయపడొద్దని అర్హత ఉన్న వారందరికీ ఇప్పిస్తామని అన్నారు.గ్రామానికి ఎమ్మెల్యే నుండి నిధులు రావని కొందరు ప్రచారం చేస్తున్నారని,ఎమ్మెల్యే నిధులు ఇవ్వకున్నా ఎలా నిధులు తీసుకురావాలో తనకు తెలుసని,అవసరం ఐతే తన భూమి అమ్మి గ్రామ అభివృద్ధికి కేటాయిస్తానని తొడగొట్టి తెలిపారు.ఇళ్లు లేని నిరుపేదలకు ఏబీఆర్ ట్రస్టు ద్వారా అల్లం బాల కిషోర్ రెడ్డి ఆస్వప్న దంపతుల సాయంతో రూ.3 లక్షలు ఇంటి సహాయం అందిస్తామని,సంక్రాంతి పర్వదినం సందర్భంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు పేర్కొన్నారు.ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని,ఓటమి చెందిన వారు కృంగిపోవద్దని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోట ప్రమోద్,పంచాయితీ సిబ్బంది,వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# వినియోగదారులు హక్కులు, బాధ్యతలు గుర్తించాలి




నెక్కొండ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): ప్రస్తుత డిజిటల్ మార్కెటింగ్ శకంలో వినియోగదారులు తమకు చట్ట ప్రకారంగా సంక్రమించిన హక్కులపై అవగాహన పెంచుకొని బాధ్యతలను గుర్తించి ముందుకు సాగాలని కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా( సిసిఐ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ,విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బూర్గుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి అన్నారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాలను పురస్కరించుకొని నెక్కొండ మండలంలో సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయిలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనుముల శ్రీదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. ఉత్పత్తి, సేవలలో వస్తున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు వినియోగదారులకు పటిష్టమైన రక్షణ చర్యలను తీసుకొచ్చేందుకు వినియోగదారుల రక్షణ చట్టం 2019లో అనేక మార్పులు తెచ్చారన్నారు. 1986లో తీసుకువచ్చిన వినియోగదారుల రక్షణ చట్టంలో ఆరు హక్కులతో పాటు న్యాయవివాదాలపై కొన్ని పరిమితులు ఉన్నాయని, వాటిని గుర్తించి ఈ చట్టానికి మరింత పదును పెడుతూ కేవలం ఉత్పత్తిదారులు, అమ్మకందారులే కాకుండా ప్రజలను ఆకట్టుకునేందుకు మభ్య పెట్టే మోసపూరిత ప్రకటనలు ఇచ్చే సెలబ్రిటీలు మొదలుకొని తమ ఉత్పత్తులకు ప్రచారం చేసే ప్రతి ఒక్కరు చట్ట పరిధిలో బాధ్యులవుతారన్నారు. ఇప్పుడు ఆన్లైన్లో మార్కెటింగ్ లావాదేవీలు విస్తృతంగా సాగుతున్నాయని, ఈ లావాదేవీలన్నింటిని చట్టపరిధిలోకి తెచ్చారన్నారు. వినియోగదారుల కోర్టుల పరిధితో సంబంధం లేకుండా డిజిటల్ విధానంలో ఫిర్యాదుల నమోదు, న్యాయ విచారణ, జరిమానా చెల్లింపుల ప్రక్రియకు శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వినియోగదారులను చైతన్య పరచాల్సిన అవసరం అధికార యంత్రాంగంపై వినియోగదారుల సంఘాలపై ఉందని నొక్కి చెప్పారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులలో వినియోగ విద్య పట్ల అవగాహన పెంచేందుకు వినియోగదారుల సమాచార కేంద్రాలు ప్రయత్నిస్తుండడం శుభసూచకం అన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ ద్వారా విద్యార్థులలో వినియోగ విద్య పట్ల మరింత అవగాహన పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి ఎంపికైన విద్యార్థులు గైడ్ టీచర్ వినయ్ కుమార్ సి ఆర్ పి లు శ్రీనివాస చారి సుమలత తదితరులు పాల్గొన్నారు.





# తానేదార్ పల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి




### గ్రామ పాలన బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 22,మేజర్ న్యూస్(సూర్య):గ్రామ పాలన బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.సోమవారం మండలంలోని తానేదార్ పల్లి గ్రామంలో నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పంచాయతి కార్యదర్శి వెంకటరమణ నూతన సర్పంచ్ మంతెన హరిత ఇంద్రసేనా రెడ్డి,ఉపసర్పంచ్ గాదె శాంత భాస్కర్ వార్డు సమంతెన మౌనిక,బాస్కుల వెంకటయ్య, ఉబ్బని నవీన్,మేకల రజిత, ఆకుల కృష్ణంరాజు,గుండె రంజిత్, చుక్క రేణుకల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ గ్రామ ప్రజల చేతుల్లోనే పరిపాలన ఉండాలన్న ఉద్దేశంతోనే గ్రామ పంచాయితీ వ్యవస్థకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, అభివృద్ధి సంక్షేమాన్ని సమన్వయంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహకారం తనవైపు నుంచి ఉంటుందని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రాధాన్యత నిచ్చి పనిచేయాలని సూచించారు. మహిళా సర్పంచులు గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని, మహిళల భాగస్వామ్యంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు రావాల్సిన నిధులను తగ్గిస్తూ వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నం



చేస్తోందని విమర్శించారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సర్పంచులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, పారదర్శకంగా పాలన సాగించాలని ఆమె కోరారు. పాలనలో గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సంక్షేమాభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదలకు సొంత గూడు కల్పిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడై బెలిదె వెంకన్న,మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమారస్వామి,గ్రామ శాఖ అధ్యక్షుడు ఎన్ రెడ్డి లింగారెడ్డి, నాయకులు దుంపల పద్మా రెడ్డి,మంతెన ఇంద్ర సేనా రెడ్డి, గాదె సుధాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోండి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

### రైతులకు అవగాహన కల్పించాలని

### వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: రైతులకు యూరియా ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎరువుల బుకింగ్ యాప్ను ప్రతి రైతు తప్పనిసరిగా వినియోగించాలని, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయి లో రైతులకు అవగాహన కల్పించాలని ₹జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. సోమవారం జనగామ పట్టణం లోని గ్రోమోర్ ఎరువుల దుకాణం ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి యూరియా యాప్ ద్వారా ఇప్పటి వరకు జరిగిన అమ్మకాల ను సంబంధిత రిజిస్టర్ లో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రతీ డీలర్ యూరియా అమ్మకాల రిజిస్టర్ ని తప్పకుండ నిర్వహించాలని, అందులో ఈసారి కొత్తగా బుకింగ్ ఐడి అని ఒక కాలామ్ ని పెట్టి దాని ద్వారా జరుగుతున్న అమ్మకాల కు సంబందించిన పూర్తి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు ఈ యాప్ ద్వారా ఎరువులు సమయానికి, అవసరానికి తగ్గట్టుగా, ఎలాంటి అవకతవకలు లేకుండా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన యూరియాను ముందుగానే బుక్ చేసుకోవచ్చని, అనవసరంగా దుకాణాల వద్ద గుమిగూడాల్సిన అవసరం ఉండదని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే, ఒక రైతు ఒకే చోట లేదా పలు చోట్ల పునరావృతంగా యూరియా కొనుగోలు చేయకుండా నియంత్రణ సాధ్యమవుతుందని వివరించారు.

# భవిష్యత్తు నిర్మాణంలో గణితం ఎంతో కీలకం

### ఈ టెక్నో లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

### ఆకట్టుకున్న విద్యార్థుల గణిత విజ్ఞాన ప్రదర్శన



వర్ధన్నపేట డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: భవిష్యత్తు నిర్మాణంలో గణితం ఎంతో కీలకమైనదని ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం ఐనవోలు మండలం ఖమ్మం హైవే పై గల ఏకశిలా ఈ టెక్నో పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు స్వయంగా రూపొందించిన గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. కాగా ప్రదర్శనను పాఠశాలలోని తోటి విద్యార్థులు సందర్శించి వాటి పనితీరు, ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్ లు అందించి అభినందనలు తెలిపారు. ప్రస్తుత సాంకేతిక రంగంలో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే గణిత విజ్ఞాన ప్రదర్శనను నిర్వహించడం పట్ల చైర్మన్ తిరుపతి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ యండి. బాబా, వైస్ ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్, గణిత శాస్త్ర విభాగ ఇంచార్జ్ జి.దేవేందర్, పాఠశాల



ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాలలో కొలువుదీరిన

# నూతన పాలకవర్గాలు

### ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు

జఫర్ ఘడ్, డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: జఫర్గడ్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నూతన పాలకవర్గ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించి కొలువుదీరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో జఫర్ ఘడ్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా కుల్ల మోహన్ రావు, ఉప సర్పంచ్ గా కొత్వాల్ కుమార్, ఓబులాపురం గ్రామ సర్పంచ్గా దొంతుమల్ల సంతోష్, ముగ్దమ్ తండ సర్పంచిగా భానోత్ లక్ పతి, షాపల్లి సర్పంచిగా తాళ్లపల్లి సుభాష్ చంద్రబోస్, సూరారం సర్పంచిగా మైదాస్ ప్రభాకర్, తీగారం సర్పంచిగా



గోనె సంధ్య రాణి , తిమ్మాపురం సర్పంచ్ గా పులి సమ్మయ్య, హిమ్మత్ నగర్ సర్పంచ్ గా కడుదూరి మమత, తిమ్మంపేట సర్పంచిగా చాడ కవిత, లక్ష్మీ నాయక్ తండ సర్పంచిగా భూక్య వినోద్ కుమార్, దుర్గా తండా సర్పంచిగా గుగులోతు అనూష, ఆల్వార్ మండ తండా సర్పంచిగా బానోత్ అరుణశ్రీ, రేగడి తండా సర్పంచ్ గా లాకావత్ నిర్మల, తమ్మడపల్లి ఐ సర్పంచిగా రడపాక హరిబాబు, ఉప్పుగల్ సర్పంచిగా కొడారి సాంబరాజు, రఘునాథ్ పల్లి



సర్పంచ్ గా ఎడ్ల వెంకటయ్య, కూనూర్ సర్పంచ్ గా కాటం దేవేంద్ర, కోణాచలం సర్పంచిగా చందా రామ, తిడుగు సర్పంచిగా గోపు సోమయ్య, సాగరం సర్పంచిగా తాటికాయల మమత లు సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు.





## ఆశ్రమ విద్యార్థులకు నీళ్ల చారే గతి...

### కొండాయి ఆశ్రమ పాఠశాలలో మెనూ ప్రకారం అందని భోజనం

### విచారణ జరిపి వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్ డిమాండ్



ఏటూరునాగారం,డిసెంబర్ 22,మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కొండాయి ఆశ్రమ పాఠశాలలో నీళ్ల చారుతో భోజనం పెడుతున్నారని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్ ఆరోపించారు. సోమవారం ఆశ్రమ పాఠశాలలోని సమస్యలపై సర్వేలో భాగంగా కొండాయి ఆశ్రమ పాఠశాలలను సందర్శించగా,పాఠశాలలో వార్డెన్ గత కొన్ని నెలలుగా నీళ్ల చారుతో భోజనం పెడుతున్నట్లు విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. విధులకు డుమ్మా కొడుతూ, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్ పై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్ డిమాండ్ చేశారు.అదేవిధంగా హాస్టల్లో పూర్తిస్థాయిలో ఫ్యాన్లు,మరుగుదొడ్ల సౌకర్యం లేదని,కనీసం త్రాగేందుకు మంచినీళ్లు కూడా పాఠశాలలో ఉండటం లేదన్నారు. నిర్లక్ష్యంగా విధులు నిర్వహించే వార్డెన్ పై చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో విద్యార్థులంతా ఏకమై ఐటీడీఏ ముట్టడిస్తామని అశోక్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## విఆర్కె పురం.గ్రామపంచాయతీ నూతన పదవి బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ డర్ర రమ్య

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కే పురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా సోమవారం ఉదయం 11:30 గంటలకి కొత్త పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు నూతన సర్పంచ్ గా డర్ర రమ్య చేత ప్రమాణ స్వీకారం చేయించగా ఉప సర్పంచ్ గా పూనెం రాజేశ్వరి ని ప్రమాణ స్వీకారం చేపించారు తద్వారా వార్డు సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించిన అధికారులు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని, అవసరమున్న చోట సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తానని తెలిపారు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పెద్దలు యువకులు అక్క చెల్లెలు అన్నదమ్ములు అందరూ హాజరై విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షులు డర్ర దామోదర్, రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ పూనేం శ్రీదేవి, కొప్పుల మల్లయ్య, బద్ది ఆదినారాయణ, కుమ్మరి ఎల్లయ్య, పి మోహన్





రావు, శివాజీ, టేకుల నాగేశ్వరరావు, సనుగొండ శ్రీను, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చిన జాడి రాంబాబు

**తొలి సంతకం అభివృద్ధి వైపు**

**బుట్టాయిగూడెం గ్రామం సర్పంచ్ గా జాడి రాంబాబు ప్రమాణ స్వీకారం**

**ప్రమాణ స్వీకారం రోజే 3బోర్లు ప్రారంభం**



కన్నాయిగూడెం, డిసెంబర్ 22(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా జాడి రాంబాబు (కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి )సోమవారం రోజున ఆత్మీయ బంధు వుల, కాంగ్రెస్ కార్యకర్తల ఆశీర్వాదంతో ప్రమాణ స్వీకారం చేశారు. అనం తరం సర్పంచ్ జాడి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క మరియు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య సహాయ సహకారాలతో బుట్టాయిగూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే కాకుండా జిల్లాలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా అభివృద్ధిలో ముందు ఉంచుతానని బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా బుట్టాయిగూడెం గ్రామంలోని ఎస్సీ వాడ (నాయకపు వాడ ) లక్ష్మిదేవర దేవాలయం వద్ద మొదటి బోరు, సమ్మక్క



సారలమ్మ దేవాలయం వద్ద 2వ బోరు, పాత హాస్టల్ వాడలోని ముత్యాలమ్మ దేవాలయం వద్ద 3వ బోరును ప్రమాణ స్వీకారం రోజునే ప్రారంభించడం జరిగిందని అన్నారు. అలాగే రాబోయే రోజుల్లో బుట్టాయిగూడెం గ్రామంలో ప్రతి వాడ వాడకు సీసీ రోడ్లు వేసేలా తన వంతు కృషి చేస్తానని అన్నారు. రాబోయే రోజుల్లో సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు మంత్రి సీతక్క అండతో ప్రత్యేక నిధులు బుట్టాయిగూడెం గ్రామానికి తీసుకుని వస్తానని అన్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంను మంత్రి సీతక్క కుమారుడు సూర్య దత్తత తీసుకుని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతాడని అన్నారు.మండలంలోని బుట్టాయిగూడెం గ్రామంతో పాటు కంతనపల్లి, చింతగూడెం,సర్వాయి, ఐలాపూర్, గూర్రేవుల, రాజన్నపేట, తుపాకులగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన ప్రజాలకు రుణపడి ఉంటానని, కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రుణపడి ఉంటానని అన్నారు.






# భారతీయ గణిత మూలాలను అధ్యయనం చేయాలి

ములుగు, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య : నేటి యువతరం భారతదేశ శాస్త్రవేత్తలు ప్రపంచానికి అందించిన గణిత మూలాలను అధ్యయనం చేసి, గణిత శాస్త్రవేత్తల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని దేశానికి విజ్ఞానాన్ని అందించడంలో ముందుండాలని ములుగు బాలుర ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గంధె రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ములుగు బాలుర ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గణిత శాస్త్రంలో అత్యంత కీలకమైన 'సున్నా' భావనను ప్రపంచానికి అందించిన బ్రహ్మగుప్తుడు సహా అనేక మంది భారతీయ గణిత శాస్త్రవేత్తలు అందించిన సిద్ధాంతాలు, పరిశో ధనలను విద్యార్థులు లోతుగా అధ్యయనం చేసి శాస్త్ర-సాంకేతిక అభివృద్ధిలో




భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవరణలో వివిధ గణిత ఆకారాలు, భావనలను ముగ్గుల రూపంలో ప్రదర్శించగా, ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు పిట్టల మల్లయ్య, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు శిరుప సతీష్ కుమార్, ఉపాధ్యాయ బృందం క్యాతం రాజేందర్, తోట చంద్రమౌళి, మహమ్మద్ జాఫర్ అలీ, కేశ బోయిన మదన్ మోహన్, గైని సతీష్, దొంతి సత్యం, బాబు బైకాని రజితతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## తాడిచెర్ల 5వ వార్డు సభ్యుడిగా తిర్రి అశోక్ ప్రమాణస్వీకారం



మల్హార్, డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్లలోని 5వ వార్డు సభ్యుడుగా ఎన్నికైన తిర్రి అశోక్ సోమవారం ప్రత్యేక అధికారిచే ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ప్రజాప్రతినిధిగా అవకాశం కల్పించిన ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి నా పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం పనిచేస్తానని తెలియజేశారు.

## సర్పంచ్ కు సన్మానం



గీసుగొండ డిసెంబర్ 22మేజర్ న్యూస్ (సూర్య): భద్రకాళి బండ్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెన్నారావు పేట్ గ్రామపంచాయతీ తోపనగడ్డ తండ సర్పంచిగా శారద బాలు నాయక్ కాంగ్రెస్ సర్పంచిగా ఎన్నికైన సందర్భంగా వరంగల్ దుర్గాదేవి కాలనీ హాల్లో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ద రాజేందర్, వెంకటేశ్వర్లు పటేల్,రవీందర్ రావు, ఐలోని రమేష్ గౌడ్,గడ్డం యుగంధర్ గౌడ్,దామోదర్,ఆనంద్,రిటైర్డ్ ఉద్యోగస్తులు జడల శ్రీను,ఆర్టీసీ వీరస్వామి,కిరణ్ రెడ్డి,శ్రీనివాసరావు సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి బిట్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ కవిత



ములుగు, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, కొత్త ఆలోచనలతో రూపొందించే ప్రతి అంశం దేశ ప్రగతికి మూలమవుతుందని బిట్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ గిరిగాని కవిత సూచించారు. సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో ఆమె మాట్లాడుతూ, పుస్తక జ్ఞానంతో పాటు ప్రయోగాత్మక విజ్ఞానం అలవరుచుకుంటే భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదగగలరని పేర్కొన్నారు. విద్యార్థుల వైజ్ఞానిక నమూనాలు, ఆవిష్కరణలు ఆకట్టుకో గా, ఇలాంటి ప్రదర్శనలను ప్రతి ఏడాది నిర్వహించి జిల్లా, రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్లకు విద్యార్థులను సిద్ధం చేసే దిశగా పాఠశాల ముందంజలో ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణలత, సుష్మ, గీత, తాజ్, భాగ్య అశ్విని తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పత్తిపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు అంగోతు రాజు ఆధ్వర్యంలో, అలాగే అబ్బాపూర్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కందాల రామయ్య ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి.

# సర్పంచ్ అనే నేను....

## మచ్చాపూర్ సర్పంచ్ బోడకుంట్ల మానస ప్రకాష్,వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం



గీసుగొండ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య)గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుడైన అను నేను అంటూ సోమవారం పలు గ్రామాల్లో నూతన పాలకవర్గాలను కొలువుదీరాయి.గీసుగొండ మండలంలోని 21 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులు,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు సోమవారం వారి వారి గ్రామ పంచాయతీలో సర్పంచ్లు ప్రత్యేక అధికారుల సమక్షంలో ఉదయం 10.30 గంటలకు ప్రజల ఎదుట సర్పంచ్ అనే నేను అంటూ ప్రమాణ స్వీకారం చేశారు.అదే విధంగా మేజర్ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన బోడకుంట్ల మానస ప్రకాష్ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేశారు.గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ బోడకుంట్ల మానస ప్రకాశ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావ్,బిఆర్ఎస్ నాయకులు చల్లా వేణుగోపాల్ రెడ్డి,గోలి రాజయ్య, ముంత రాజయ్య,జక్కు మురళి,జైపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి,మంద రాజేందర్,ఐలోని అభిషేక్,మున్న నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# అట్టహాసంగా కొలువుదీరిన

# నూతన పంచాయతీ పాలక వర్గం

### చల్లగరిగ సర్పంచ్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్

చిట్యాల, డిసెంబర్ 22 మేజర్ న్యూస్: గ్రామ ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గం పని చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని నూతనంగా ఎన్నికైన 26 గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం అట్టహాసంగా జరిగింది. మండల స్థాయి అధికారులు నూతన సర్పంచులు, ఉప సర్పంచు లు, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మండలంలోని ఒడితల, చల్లగరిగ సర్పంచ్ బండి భగవాన్, సిరిపెల్లి జంపయ్య, ఉప సర్పంచ్ లు కాంపల్లి శ్రీకాంత్, కర్రే స్వప్న, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పారదర్శకతతో పాలన సాగించాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి అ వసరమైన మౌలిక సదుపాయాలకు ప్రజా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెకారి శ్రీనివాస్, రాజిరెడ్డి, ఆకుల సుధాకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.









# గ్రామాలలో కొలువుదీరిన నూతన పాలకవర్గాలు


### ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు





మహా ముత్తారం డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: మహా ముత్తారం మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీల స్పెషల్ ఆఫీసర్ల







చేతుల మీదుగా 24 గ్రామ పంచాయతీలకు నూతన పాలకవర్గ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించి కొలువుదీరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు.

# గ్రామాలలో కొలువుదీరిన నూతన పాలకవర్గాలు

### 9 మండలాల్లో ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు



ములుగు, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వ్యాప్తంగా మంగపేట మండలాన్ని మినహాయించి మిగిలిన 9 మండ లాల్లోని గ్రామపంచాయతీలకు ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచు లు, వార్డు సభ్యులు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసి కొలువుదీరారు. జిల్లాలో మొత్తం 10 మండలాలు ఉండగా, రిజర్వేషన్ అంశం కోర్టు విచారణలో ఉండటంతో మంగపేట మండలానికి ఎన్నికలు జరగలేదు. మిగిలిన 9 మండలాల పరిధిలోని 146 గ్రామపంచాయతీలకు సర్పంచులు, 1290 మంది వార్డు సభ్యుల ఎంపిక ప్రక్రియ పూర్తికాగా, వారి ప్రమాణ స్వీకారంతో గ్రామ పాలనకు అధికారికంగా శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో నూతన ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని, గ్రామసభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొని నూతన పాలకవర్గాలకు శుభాకాంక్షలు తెలిపారు.

## బాధ్యతలు చేపట్టిన సర్పంచులు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

**బాధ్యతాయుతంగా పనిచేయాలని హితవు**

**- ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుంది**



ములుగు, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య : గ్రామ ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూర్చేలా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొంది నేడు పదవి బాధ్యతలు స్వీకరించిన నూతన సర్పంచులు, వార్డు సభ్యులకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల నమ్మకంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన దిశగా బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి ఆకాంక్షించారు. గ్రామాలే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు సమిష్టిగా పనిచేస్తేనే పల్లె ప్రగతి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణ పరిష్కార మార్గాలు చూపే నాయకత్వం అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరిస్తుందని, ప్రజాప్రతినిధులు ధైర్యంగా ముందుకు సాగాలని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు.

## మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి 11వ వర్ధంతి వేడుకలు



కాటారం, డిసెంబర్ 22, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి 11 వ వర్ధంతి వేడుకలను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రిలో నీ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిర్ర మహేష్ మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహా నేత అని, ఆయన చేసిన సేవలు ప్రజల కోసం అందించిన త్యాగాలు ప్రజల గుండెల్లో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మౌనిక, వంశి అభిమానులు అంజి, జగన్, భద్ర తదితరులు పాల్గొన్నారు.

### భూపాలపల్లి ఎస్పీ ని కలిసిన ఐబి ఈఈ బస ప్రసాద్ గౌడ్



భూపాలపల్లి టౌన్ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో భూపాలపల్లి ఇరిగేషన్ శాఖ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్పీని కలిసిన వారిలో బసవ ప్రసాద్ గౌడ్ తో పాటు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్ లు ఉన్నారు.

# అందుబాటులో ఉంటాం. ..అభివృద్ధి చేస్తాం



## కొత్త సర్పంచ్లు ప్రమాణ స్వీకారం

మల్హార్, డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : అందుబాటులో ఉంటాం....అభివృద్ధిలో గ్రామాలు అభివృద్ధి చేస్తామని కొత్త సర్పంచ్ లు అన్నారు.సోమవారం మండలంలోని 15 గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులచే సర్పంచ్లు,ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడారు తాము ప్రజలకు అందుబాటులో ఉంటూ,అభివృద్ధిలో ముందుంటాంని చెప్పారు. గ్రామాభివృద్దే లక్ష్యంగా,ప్రజా సమస్యల పరిస్కారం కోసం నిరంతరం పని చేస్తామంటూ నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు రమేష్,తాజా మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య,మాజీ ఎంపిపి చింతలపల్లి మల్హార్ రావు,కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రావు, జక్కు వెంకటస్వామి యాదవ్,పల్లెర్ల మధు,రాజ సమ్మయ్య,ప్రభాకర్,పైడాకుల సమ్మయ్య పాల్గొన్నారు.







# మండలంలో నూతన సర్పంచ్ల ప్రమాణ స్వీకారం

**గ్రామాభివృద్ధి,పారదర్శక పాలన, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించేలా కృషి చేస్తామన్న నూతన సర్పంచ్ లు**

ఏటూరునాగారం,డిసెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: మండలంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచ్లు సోమవారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రమాణ స్వీకారం చేశారు. ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, ఆల్లవారి ఘనపురం పలక మహాలక్ష్మి,చల్పాక అట్టం రాంబాబు,చిన్న బోయినపల్లి నల్లబోయిన నాగార్జున, కొండాయి ఆలం మానస,కోయగూడా ఎల్లాపురం పోరిక సరిత, ముళ్లకట్ట ఈసం జనార్ధన్, రామన్నగూడెం గద్దల నవీన్,రొయ్యూరు కావిరి అర్జున్,శంకరాజుపల్లి దేవులపల్లి విజయకుమార్, షాపెల్లి రాందేని నరసింహమూర్తి,శివాపురం జబ్బ సరోజనలతోపాటు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సంబంధిత అధికారులు నూతన ప్రజాప్రతినిధులతో ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్లు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అందేలా కృషి



చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన సర్పంచ్లకు శుభాకాంక్షలు తెలిపారు.

# గౌరవ వేతనం గ్రామాభివృద్ధికే

## - భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి

భీమదేవరపల్లి, డిసెంబర్ 22(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి గ్రామ నూతన సర్పంచ్‌గా మాచర్ల కుమారస్వామి సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసి, పాలన బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సర్పంచ్ కుమారస్వామి మాట్లాడుతూ, తనకు ప్రతి నెల వచ్చే గౌరవ వేతనాన్ని పూర్తిగా గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం కేటాయిస్తానని స్పష్టం చేశారు. గ్రామంలోని మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, గ్రామ అభివృద్ధి వంటి అంశాలకు తొలి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యిందని, ఇకపై పార్టీ భేదాలు పక్కనపెట్టి గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో ఐక్యత, సమన్వయంతో ముందుకు సాగితే అభివృద్ధి వేగవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని సర్పంచ్ కుమారస్వామి స్పష్టం చేశారు. పారదర్శక పాలన, ప్రజలతో నిరంతర సంప్రదింపులు, సమస్యలపై తక్షణ స్పందనతో గ్రామానికి మంచి పేరు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# గణితమే జీవన నైపుణ్యం

## - ఎంఈఓ సునీత రాణి
## - రామానుజన్ జయంతి సందర్భంగా గణిత ప్రయోగశాల ప్రారంభం



భీమదేవరపల్లి, డిసెంబర్ 22(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని సోమవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు



చేసిన గణిత ప్రయోగశాలను మండల విద్యాధికారి ఎం.సునీతారాణి ప్రారంభించారు. గణిత ప్రయోగశాలలో విద్యార్థులు గణితానికి సంబంధించిన వివిధ రకాల ఎగ్జిబిట్లు, పజిల్స్‌ను ప్రదర్శించి సందర్శకులను ఆకట్టుకున్నారు. ట్రెజర్ హంట్, గణిత గుర్తులతో రూపొందించిన రంగోలీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే శ్రీనివాస రామానుజన్ ప్రసిద్ధ సంఖ్య 1729 ప్రాముఖ్యతను విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ రెహమాన్ మాట్లాడుతూ రోజువారీ జీవితంలో గణితానికి ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. గణితం మన ఆలోచనా శక్తిని పెంపొందించడంతో పాటు సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆచరిత, రవీందం రెడ్డి, వెంకట్, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, పాల్గొన్నారు.

# కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గాలు

## - అట్టహాసంగా సర్పంచుల ప్రమాణ స్వీకారం







భీమదేవరపల్లి, డిసెంబర్ 22(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాలు సోమవారం అట్టహాసంగా జరిగాయి. మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు నియమితులైన ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నూతన సర్పంచులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పంచాయతీ కార్యాలయాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. పూలతో అలంకరణ, బ్యానర్లు, ఫ్లెక్సీలతో గ్రామాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధినే తమ ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తామని స్పష్టం చేశారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి

## - ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ



భీమదేవరపల్లి, డిసెంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య): గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలకులు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రాధాన్యంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణ చందర్‌తో పాటు నాయకులు ఊసకోయిల ప్రకాష్, అప్పని పద్మ బిక్షపతి, బొల్లంపల్లి రమేష్, చిదురాల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుతో అన్నదాత మృతి



నల్లబెల్లి, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య, పాముకాటుతో అన్నదాత మృతి చెందిన సంఘటన మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసుల కథనం ప్రకారం లెంకాలపల్లి గ్రామానికి చెందిన యాదండ్ల చిన్న కొమురయ్య (50) శుక్రవారం తనకు ఉన్నటువంటి వ్యవసాయ భూమిలో మక్కజొన్న సాగు చేస్తున్న సందర్భంలో ఎడ్లకు మేతేస్తున్న క్రమంలో విష సర్పం చేతికి కాటు వేయడంతో లబోదిబోమంటూ పరుగులు తీశాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు 108 ద్వారా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి కి తరలించి చికిత్స చేయిస్తున్న క్రమంలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతునికి భార్య అరుణ కుమారులు మునేందర్ రాజేందర్ ఉన్నారు. చిన్న కొమురయ్య మృతి చెందడంతో గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై వి. గోవర్ధన్ పేర్కొన్నారు

# విద్యుత్ షాక్ తగిలి మహిళ మృతి

## - మహిళ మృతిపై అనుమానం వ్యక్తపరిచిన తన బాబాయ్ షర్మిల్



నెల్లికుదురు డిసెంబర్ 22మేజర్ న్యూస్(సూర్య) విద్యుత్ షాక్ తగిలి మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోచోటు చేసుకుంది. సోమవారం ఎస్సై రమేష్ బాబుతెలిపిన వివరాల ప్రకారం మండలంలోనివేంచరాజువల్లి గ్రామానికి చెందిన ఎస్కే జుబేదా బేగం ఇంటిపరిసరాలలో ఊడుస్తుండగా విద్యుత్ షాక్ తగిలిమృతిచెందిందని అన్నారు. మృతురాలు జుబేదా బేగంతన భర్తషరీఫ్‌లకు ఒకఅమ్మాయి ఉందని, భార్యాభర్తల మధ్యఉన్న గొడవల కారణంగా ఆమెభర్త అత్తమామలు కలిసి కరెంట్ షాక్ తోచంపి ఉంటారని మృతురాలి బాబాయ్ షర్మిల్ ఫిర్యాదు చేయడంతోకేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమేష్ బాబుతెలిపారు.

# మరి మిట్ట గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

## - మర్రిమిట్ట గ్రామ సర్పంచ్ బానోత్ పున్నం చందర్



గూడూరు డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య ): మరి మిట్ట గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని గ్రామ సర్పంచ్ బానోతు పున్నం చందర్ అన్నారు సోమవారం రోజున నూతన సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా మరిమిట్ట గ్రామపంచాయతీ లో స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు ప్రమాణస్వీకారం చేశారు అనంతరం సర్పంచ్ బానోత్ పున్నం చందర్ ఉప సర్పంచ్ రవి లుమాట్లాడుతూ గ్రామంలోని ఎవరికి ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అండతో గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సయ్యద్ కరీం పాషా, తాటి సునీల్, జగన్, తాటి బుచ్చయ్య, ఎర్రయ్య,హుస్సేన్, మమత,చింత రాకేష్, భారతి, వాంకుడోత్ వెంకన్న, వెంకటనారాయణ, రాజు, వెంకన్న, డీ కుమారస్వామి, మరి మిట్ట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## - సీనియర్ జర్నలిస్టు జిన్నా లచ్చయ్య



మరిపెడ,డిసెంబర్ 22,మేజర్ న్యూస్(సూర్య):యువత గంజాయి,గుటక అంబర్, తోపాటు సిగిరెట్ ఇతర మత్తుకు పదార్థాలకు దూరంగా ఉండాలని సీనియర్ జర్నలిస్టు జిన్నా లచ్చయ్య అన్నారు. సోమవారం అబ్బాయిపాలెం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఎన్నికలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ మండలంలో అందరికంటే ముందుగా అబ్బాయిపాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని గత 30 సంవత్సరాల నుండి అంబేద్కర్ ఆశయాల కోసం యువజన సంఘం కృషి చేయడం అభినందనీయమన్నారు.గ్రామంలో శ్రమదానం, చదువురాని మహిళలకు వృద్ధులకు అక్షరాస్యత లాంటి కార్యక్రమాలతో ముందుకు సాగడం జరిగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, యువకులకు క్రీడలు లాంటివి నిర్వహించి వారి మానసిక ఉల్లాసాన్ని,నైపుణ్యతను వెలికి తీయడానికి చేశారని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో అంబేద్కర్ ఆశయాలు భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే విధంగా యువజన సంఘం కృషి చేయాలని కోరారు.సేవా దృక్పథంతో మంచి అలవాట్లు కలిగి యువకులురాణించాలని పిలుపునిచ్చారు.మంచికి దగ్గర ఉంటూ చెడుకు దూరంగా ఉండాలని, సాధారణ విద్యకే పరిమితం కాకుండా,ఉన్నత విద్య కోసం కృషి చేయాలని,చదువుకునే వారిని ప్రోత్సహించుకోవాలని,మన గ్రామంలో పత్తి కుంట తండాలలో ఎక్కువమందికి ఉద్యోగాలు వచ్చినట్లు గుర్తు చేశారు.ఈమధ్య కాలంలో గ్రామంలో అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులకు కూడా పోలీస్ ఉద్యోగాలు రావడం స్ఫూర్తి దాయకంమన్నారు.ఈ సంఘానికి ఎక్కువ రోజులు సేవ చేసిన జినక నాగరాజు ను సభ్యులు ఘనంగా సన్మానించారు.నూతన గా ఎంపికైన సభ్యులకు స్వాగతం శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ ఎన్నిక..అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా జినక ప్రమోద్,ఉపాధ్యక్షులుగా జిన్న సంపత్,కల్చర్ ఇన్చార్జిగా జీనక రఘు, కోశాధికారిగా నందిపాటి స్టాలిన్,స్పోర్ట్స్ ఇన్చార్జిగా జనక సామెల్,కార్యవర్గ సభ్యులుగా 30 మంది ఉన్నారు.

# నడికుడ మండలంలో 14 గ్రామపంచాయతీలో ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ వార్డు సభ్యులు

నడికుడ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. అధికారులు నూతనంగా ఎన్నికైన వారితో ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా గ్రామాలలో సందడి వాతావరణం నెలకొంద. గ్రామపంచాయతీలను ముస్తాబు చేసి అందంగా మార్చి ప్రమాణ స్వీకారానికి అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. నడికుడ మండలంలో ప్రశాంత వాతావరణంలో అటాహసం గా సర్పంచిగా వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను తీసుకున్నారు.

# ఘనంగా గణిత దినోత్సవం



తరిగొప్పుల డిసెంబర్ 22 తేదీన మేజర్ న్యూస్ సూర్య : గణితం అంటే భయాన్ని వదిలి పెట్టాలని అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక తరిగొప్పుల పాఠశాలలో జరిగిన జాతీయ గణిత దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లల గణిత ప్రతిభ పాఠావాలను పరీక్షించి మాట్లాడారు.గణితంను నిజ జీవిత సంఘటనలతో కలిపి నేర్చుకోవాలని అన్నారు. కాగా ఈ కార్యక్రంలో మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరివేద మధుసూదన్ రెడ్డి, గాదె జోషేప్ బేబీ, ఎండి. యూసుఫ్ పాషా,పాలేపు విజయ, ఆవుల అమర్నాథ్, గూడ నాగరాణి, దొంతుల శ్రీనివాస్, తేజవత్ శ్రీనివాస్, పద్మ, అనిత, సుమలత,యెల నరేందర్, బాబు, సురేందర్ పాల్గొన్నారు.

# పల్లె పునాదుల మీదే రాష్ట్ర భవిష్యత్తు

## - ప్రమాణస్వీకార సభల్లో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి
## - మండల వ్యాప్తంగా కొలువు దీరిన సర్పంచులు



తరిగొప్పుల డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : జనగామ నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి తరిగొప్పుల మండలంలో నూతన సర్పంచ్‌లు మరియు పాలకవర్గాల సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాల్లో పాల్గొని, ప్రజల చేత ఎన్నుకోబడ్డ నూతన ప్రజాప్రతినిధులను హృదయపూర్వకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూప్రజల విశ్వాసంతో బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్‌లు, పాలకవర్గాల సభ్యులు గ్రామాభివృద్ధిని ధ్యేయంగా తీసుకొని, ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని సూచించారు. గ్రామాల పురోగతి రాష్ట్రాభివృద్ధికి పునాది అని, పల్లెలు బాగుపడితేనే రాష్ట్రం బాగుపడుతుందని ఆయన స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చిందని ప్రతాప్ రెడ్డి అన్నారు ప్రజల సొమ్మును దోచుకొని, అధికారాన్ని ఆసరాగా చేసుకొని కేసీఆర్ కుటుంబాలు వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నాయని, కానీ సామాన్య ప్రజలకు మాత్రం తీరని అన్యాయం జరిగిందని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో గోదావరి జలాలను జనగామ నియోజకవర్గానికి తీసుకువచ్చిన విషయం, తన స్వంత వనరులతో పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం శ్రమించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉపాధి అవకాశాలు, నిరుద్యోగులకు ఉద్యోగ భరోసా, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ%–%అభివృద్ధి పథకాలు అమలవుతూ ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతున్నాయని ,ఇక్కడి బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రజా తీర్పుతో కాకుండా, దొంగ ఓట్లతో, మోసపూరిత పద్ధతులతో ఎన్నికల్లో గెలిచారని ప్రతాప్ రెడ్డి తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి అధికారాన్ని కైవసం చేసుకున్నవారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.అవకాశం వచ్చిన ప్రతిసారీ, తరిగొప్పుల మండలాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించానని, భవిష్యత్తులో కూడా గ్రామాల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి కి మరియు తరిగొప్పుల ఇటీవల గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచులకు ఉప సర్పంచ్ మహేందర్ మరియు వివిధ గ్రామాల గ్రామాల ఉప్ప సర్పంచ్ లు వార్డు సభ్యులకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ,మీ గ్రామాల అభివృద్ధే మీ కర్తవ్యం. ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా పనిచేయండి. మీ సమస్యల పరిష్కారానికి నేను ఎప్పుడూ మీ వెంటనే ఉంటానాని వారికి భరోసా కల్పించారు

కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల విశ్వాసానికి మీ కృతజ్ఞతలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతుందని,కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు లకవత్ ధన్వంతి, కొమురవెల్లి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహరెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , వగలబోయిన యాదగిరి, ,తరిగొప్పుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,పండుగ కనకయ్య, సీనియర్ నాయకులు బృంగి శివకుమార్ సుంకరి యాదగిరి సంపత్ రాజు క్రాంతి శ్రవణ్ రంజిత్ పాల్గొన్నారు.



# ఘనంగా నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవం







బచ్చన్నపేట డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండల వ్యాప్తంగా నూతన సర్పంచులు మరియు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవంని ఘనంగా నిర్వహించారు బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అల్వాల నర్సింగరావు వారి వార్డు మెంబర్లతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు, మరియు తమ్మడపల్లి గ్రామంలో బెజాడి సిద్ధులు వారి కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేశారు, కొన్నే గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్, వారి కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేశారు, ఆలింపూర్ గ్రామంలో పాకాల నాగలక్ష్మి వారి కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేశారు, నాగిరెడ్డిపల్లి గ్రామంలో బంగారి రవి వారి కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేశారు, కేశిరెడ్డిపల్లి గ్రామంలో కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారంచేశారుస్వీకారం, అనంతరం వారందరూ మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతామని గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని ప్రజలు మాపై నమ్మకంతో గెలిపించినందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# చకిలం రాజేశ్వర్ రావుకు అంతర్జాతీయ అవార్డు




హసన్ పర్తి, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య). వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చకిలం రాజేశ్వరరావుకు అంతర్జాతీయ అవార్డు లభించింది. దశాబ్ద కాలంగా వాసవి సేవా ఉద్యమంలో ఒక సైనికుడిలా, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షునిగా, జోన్ చైర్మన్ గా, డిప్యూటి గవర్నర్ గా, ప్రస్తుతం ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ గా అందిస్తున్న సేవలను గుర్తించి బెస్ట్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అవార్డు అందజేస్తున్నట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ యిరుకుల్ల రామకృష్ణ అన్నారు. హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వద్ద గల 'విస్టా కన్వెన్షన్ 'లో సోమవారం వివిధ రాష్ట్రాల నుండి వివిధ హెూదాల్లో విచ్చేసిన వేలాది మంది ప్రతినిధులతో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న చకిలం రాజేశ్వర్ రావు కు ఈ అవార్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శిద్దా వెంకట సూర్య ప్రకాశరావు, ఇంటర్నేషనల్ సెక్రెటరి గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా గవర్నర్ వేమిశెట్టి కిశోర్ తదితర నాయకులు పాల్గొన్నారు. హసన్ పర్తి క్లబ్ నాయకులంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. భాధ్యత మరింత పెరిగింది చకిలం రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. అవార్డు రావడంతో నాకు మరింత బాధ్యత పెరిగింది అన్నారు. హసన్ పర్తి వ్యవస్థాపక అధ్యక్షునిగా 60 కార్యక్రమాలు చేసి 2015 లో అంతర్జాతీయ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. క్లబ్బులు విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టితో ముందుకెళు న్నామన్నారు. ప్రతి మనిషి సంపూర్ణ అక్షరాస్యుడై, సంపూర్ణ ఆరోగ్యవంతుడై ఉన్నపుడే దేశం అభివృద్ధి చెందుతుంది. ఈ దిశలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వాలతో పాటు మేము కూడా స్వచ్ఛంద సంస్థల ద్వారా కృషి చేస్తున్నామన్నారు. మహనీయుల జయంతులు, వర్ధంతులు, జాతీయ పండుగలతో పాటు ఉమెన్స్ డే, యోగ డే, ఫ్రెండ్షిప్ డే, టీచర్స్ డే, జర్నలిస్ట్ డే, ఇంజనీర్స్ డే, డాక్టర్స్ డే, లాయర్స్ డే, డ్రైవర్స్ డే, పర్యావరణ దినోత్సవం, లాంటి అనేక కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తూ.. ఈ ప్రాంత ప్రజల ఆదరాభిమానాలు చూరగున్నట్లు పేర్కొన్నారు. ఇక ముందు కూడా మాకు చేతనైనంతలో సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నా యుటిఎఫ్




తరిగొప్పుల డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం అభినందనీయం మండల విద్యాధికారిని నెల్లుట్ల జానకి అన్నారు. సోమవారం రోజున స్థానిక ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ ఈ నెలలో 28,29,తేదీలలో జరిగే రాష్ట్ర మహాసభ ల పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం అందరిని ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రాధనోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి,%ంబ్ట% జిల్లా కార్యదర్శి బానోత్ వసంత్ నాయక్, మండల అధ్యక్షులు ఆవుల అమర్నాథ్,ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, అనిత, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపురం గ్రామ అభివృద్ధికి పాటుపడతా

## - కొల్లాపురం సర్పంచ్ భూక్య సత్యమ్మ -బాసూనాయక్




గూడూరు డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): కొల్లాపురం గ్రామ అభివృద్ధికి పాటుపడతానని కొల్లాపురం సర్పంచ్ భూక్య సత్యమ్మ బాసు నాయక్ అన్నారు సోమవారం రోజున మండలంలో నూతన సర్పంచుల ప్రమాణ స్వీకార మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా కొల్లాపురం గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తలుస్తాసిల్దార్ కోమల గ్రామ కార్యదర్శి భూక్య భీమా నాయక్ లుగ్రామ నూతన సర్పంచ్ భూక్య సత్యమ్మ బాసూనాయక్ ఉపసర్పంచ్ బసన బోయిన వెంకన్న 9 మంది వార్డు సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు, అనంతరం సర్పంచ్ సత్యమ్మ బాసు నాయక్ లు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తూ గ్రామాభివృద్ధికి పాటుపడతానని అన్నారు ఈ కార్యక్రమంలో మహబాబాబాద్ నాయకులు బోయినపల్లి సతీష్ రావు, గ్రామ పార్టీ ముఖ్య కార్యకర్తలు గుర్రం శ్రీనివాసరావు, షేక్ ఇమామ్, గ్రామ పార్టీ అధ్యక్షులు కారం లక్ష్మయ్య, సోమయ్య , గుర్రం వీరన్న , భూక్య మోహన్ నాయక్,పొడుగు వీరభద్రం,, అమరేందర్ గారు, వెంకటేష్,బానోత్ లక్ష్మ, భుఖ్య కొమ్మలు, బానోతు సజ్జ, అక్క, భూక్య వాసు, తాటి నాగయ్య, సుమన్, జంపయ్య కారం మహేష్, సుమన్, మంగ్య, బాలు, పాల్గొన్నారు.

# కేజీబివి లో సందడిగా గణిత దినోత్సవం

## - విద్యార్థినుల ప్రతిభకు అద్దం పట్టిన ప్రదర్శనలు
## - గణితంపై పట్టు సాధిస్తేనే ఉజ్వల భవిష్యత్తు
## - స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ







లింగాలఘణపురం డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం కేజీబీవీ, లింగాలఘన్పూర్ లో జాతీయ గణిత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించేందుకు గణిత క్విజ్, ఎగ్జిబిట్స్, మ్యాథ్స్ గేమ్స్ వంటి అనేక కార్యక్రమాలను ఏర్పాటు. ఈ కార్యక్రమాలలో విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గణిత శాస్త్ర ప్రాముఖ్యతను, దైనందిన జీవితంలో గణిత వినియోగాన్ని విద్యార్థినులకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎఫ్ ఫౌండేషన్ వారి సహకారంతో వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు మెడల్స్ మరియు మెమెంటోలు అందజేయడం జరిగింది. విద్యార్థినుల ప్రతిభను ప్రోత్సహించడంలో ఏఐఎఫ్ ఫౌండేషన్ వారి సహకారం అభినందనియము అని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి సహకరించిన ఉపాధ్యాయులు, సిబ్బంది, అలాగే ఏఐఎఫ్ ఫౌండేషన్ ప్రతినిధులకు స్కూల్ ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. గణిత విద్య ద్వారా విద్యార్థినులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ, టీచర్స్, సుజాత, రాణి, జ్యోతీ, రోజా, ఏఐఎఫ్ ఫౌండేషన్ మేనేజర్ రమేష్,కోఆర్డినేటర్ ఎస్ స్వాతి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ముత్తారం గ్రామ అభివృద్ధికి కృషి

## - ప్రమాణస్వీకారోత్సవంలో సర్పంచ్, ఉప సర్పంచ్



భీమదేవరపల్లి, డిసెంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని 25 గ్రామపంచాయతీలలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. మండలంలోని ముత్తారం గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్ గా ఊరడి భారతి జైపాల్ రెడ్డి, మాట్ల హరికుమార్ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల ద్వారా సమస్యలు తెలుసుకుని సత్వర పరిష్కారాలు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. డ్రైనేజీ, వీధిలైట్లు, వాడవాడల రోడ్లు ఇంటింటికి నీళ్లు అందించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామన్నారు. బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మాలతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్, వార్డు సభ్యులు పార్నందుల నవిత, దండేపల్లి శిరీష, మ్యాక నరేష్, కొర్ర తిరుపతి, కడారి ప్రభాస్ దొంద మౌనిక, రేణుకుంట్ల సందీప్, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

### - పాల్గొన్నా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి



లింగాలఘణపురం డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : నెల్లుట్ల గ్రామ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మాజీ జన్నతుల సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు నల్ల లక్ష్మయ్య, మైసయ్య, మైనార్టీ నాయకులు ఆజామ్, రియాజ్, అక్బర్, ఇమ్రాన్, సుధాకర్,వార్డ్ సభ్యులు : వంగ సతీష్,కత్తి శ్రీవాణి,నల్ల విల్సన్, బండారి మమత, గౌరిగ సాయిలు, తాండ్ర యాకూబ్, కత్తి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నేతలు



నల్లబెల్లి, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య, నల్లబెల్లి మండల లోని ధర్మరావు పల్లె గ్రామ సర్పంచ్ ముస్కే పోషాలు, ఉప సర్పంచ్ ఇప్ప స్వరూప ను సోమవారం నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సర్పంచ్ గా ఎన్నికైన మిత్రుడికి సన్మానం



చెన్నారావుపేట డిసెంబర్22 మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలలో నర్సంపేట మండలం పాత ముగ్ధంపురం గ్రామ సర్పంచిగా ననుమాస కరుణాకర్ ఎన్నికయ్యారు. సోమవారం సర్పంచ్ గా కరుణాకర్ ప్రమాణ స్వీకార అనంతరం హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్, పదవ తరగతి 1995-96 బ్యాచ్ మిత్రబృందం కరుణాకర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తోటి మిత్రుడు సర్పంచిగా సోమవారం ప్రమాణ స్వీకారం చేయడం చాలా గర్వించదగ్గ విషయమని.. పాత ముగ్ధంపురం గ్రామాన్ని మరో గంగదేవిపల్లి లాగా ఆదర్శవంత గ్రామం లాగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ మిత్రులు కుండే కుమారస్వామి, వరంగంటి సంతోష్ కుమార్, సంకటి రాజేంద్రప్రసాద్, దొంతి మంజుల, దొంతి సంతోష్ కుమార్, బొంత రాజు, మేకల సుధా, చెవ్వ శారద, విజయ్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా నూతన సర్పంచుల ప్రమాణం













దంతాలపల్లి,డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని 18 గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల అధ్యక్షతన నూతన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం సోమవారం అట్టహాసంగా నిర్వహించారు.వివిధ గ్రామాల ఆగాపేట - కొత్త యాకయ్య,బీరిశెట్టిగూడెం-జెట్టిమహేశ్వరి - అజాద్ చంద్రశేఖర్,బొడ్లాడ-బొడ్డుపల్లి వెంకన్న, దంతాల పల్లి - పొన్నోటి బాలాజీ, దాట్ల- కొమ్మినేని మంజుల - రవీందర్, దొన కొండ-ఆవుల శ్రావణి - సురేష్, గున్నేపల్లి-పొన్నాల ప్రణవి- ఉమేష్ రెడ్డి కుమ్మరికుంట్ల- కారుపోతుల సాయిదుర్గ - అనిల్,నిదానపురం-పూజారి రేణుక- జనార్దన్,పెద్దముప్పారం-కందిమల్ల భరత్ బాబు, రామానుజపురం - అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి,లక్ష్మీపురం నల్ల ఆంజనేయులు, రామవరం - దైద సుమలత - వెంకన్న,రేపోని- బేతమల్ల జయరాజు, వేములపల్లి- గుమ్మడవెల్లి రవి,వాల్య తండా- గూగులోతు చంద్రావతి,తూర్పుతండా - గూగులోతు పోట్యా, దుబ్బతండ - గూగులోతు మంగిలాల్ సర్పంచుల ప్రమాణం చేశారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన వాగ్దానాలలో మొదటి రోజు కొందరు సర్పంచులు పనులను ప్రారంభించారు. దంతాలపల్లి సర్పంచి పొన్నోటి బాలాజీ బేడ బుడగ జంగాల కాలనీలో నూతనంగా బోరు వేయించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,గ్రామ పెద్దలు నూతన సర్పంచులను, ఉప సర్పంచ్,వార్డు సభ్యులను శాలువా,పూలమాలతో సన్మానించారు.

## గణిత దినోత్సవం, సందర్భంగా విద్యార్థినుల ప్రదర్శనలు

### - గణితంపై పట్టు సాధిస్తేనే ఉజ్వల భవిష్యత్తు

### - ప్రధాన ఉపాధ్యాయులు జె విజయ



బచ్చన్నపేట డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండల ంలోని పడమటికేషాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోజాతీయ గణిత దినో త్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించేందుకు గణిత క్విజ్, ఎగ్జిబిట్స్, మ్యాథ్స్ గేమ్స్ వంటి అనేక కార్యక్రమాలను ఏర్పాటు.ఈ కార్యక్రమాలలో విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గణిత శాస్త్ర ప్రాము ఖ్యతను, దైనందిన జీవితంలో గణిత వినియోగాన్ని విద్యార్థినులకు అవగా హన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సంద ర్భంగా విద్యార్థినులను స్వయంగా తయారు చేసిన గణిత నమూనా లను ప్రదర్శిం చారువాటిని ఉపాధ్యాయునిఉపాధ్యాయులు వారి ప్రతిభను అభినందించారు.

## సర్పంచ్ సంపత్‌కు సన్మానం



నల్లబెల్లి ,డిసెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య, నారక్కపేట గ్రామ సర్పంచ్ గా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన దండెం సంపత్ ను బాల్య మిత్రులు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ సహకారంతో గ్రామంలో సామాజిక సహాయ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు, పేదలకు అన్ని విధాలుగా సహకారంగా ఉంటామని బాల్యమిత్రులు పోగుల చిరంజీవి, యాపశెట్టి రమేష్ లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని సర్పంచ్ సంపత్ మిత్రులను కోరారు. కార్యక్రమంలో బోడిగే కృష్ణ, ఓడపెల్లి క్రిష్ణ, బంధం విజయ్, నవీన్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నందిగామ సర్పంచ్ భూక్య. భాస్కర్, రేలకుంట సర్పంచ్ హేమలత శ్రీధర్ కు ఘన సన్మానం





నల్లబెల్లి , డిసెంబర్ 22 , మేజర్ న్యూస్ సూర్య నందిగామ సర్పంచ్ భూక్య భాస్కర్, రేలకుంట సర్పంచ్ హేమలత శ్రీధర్ ను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి విద్యాభివృద్ధికి కృషి చేస్తూ గ్రామాలను ముందుకు తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చారు, ముఖ్యంగా నందిగామ, రేలకుంట సైడ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని , గ్రామాలకు ఎలాంటి సమస్య రాకుండా అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకెళ్తావని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి ,వైనా ల అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిలి మోహన్, వెంగళ దాస్, రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతిరావు, తిరుపతిరావు తేజావత్ సమ్మయ్య నాయక్ ,జంగిల్ శంకరయ్య ,దూకిరా మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

### - కోబల్ తండా సర్పంచ్ బోడ కవిత భాస్కర్



గూడూరు డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని కోబల్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ బోడ కవిత భాస్కర్ అన్నారు సోమవారం రోజున నూతన సర్పంచిగా ప్రమాణస్వీకారం మహోత్సవం సందర్భంగా కోబల్ తండా గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ రాము గ్రామ నూతన సర్పంచ్ బోడ కవిత ఉప సర్పంచ్ లా వుడ్యా బాలాజీ వార్డు మెంబర్లను ప్రమాణ స్వీకారం చేపించారు అనంతరం సర్పంచ్ బోడ కవితా భాస్కర్ ఉపసర్పంచ్ బాలాజీలు మాట్లాడుతూ గ్రామంలో సమస్యలను పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో బోడ భాస్కర్ స్వామి,భూక్య నాగరాజు స్వామి, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# కొలువుదీరిన కొత్త సర్పంచులు

- అట్టహాసముగా జరిగిన సర్పంచుల ప్రమాణస్వీకారం ఉత్సవ కార్యక్రమాలు
- జాతరను తలపించిన సర్పంచుల ప్రమాణ స్వీకారం మరియు వారి వారి గ్రామాలలో విజయోత్సవ ర్యాలీలు
- మిఠాయి పంపిణీలు పూలదండలతో శాలువాలతో నూతన వస్త్రములతో కొత్త సర్పంచులకు సత్కారములు
- ఒకే కుటుంబాన్ని వరించిన సర్పంచ్ పదవి ఉపసర్పంచ్ పదవి












ఆత్మకూరు డిసెంబర్ 22 ,మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ఆత్మకూరు మినహా ఆత్మకూరు మండల వ్యాప్తంగా నూతన సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమం చేసి ,గ్రామ పంచాయతీలలోని సర్పంచుల సీట్లో అట్టహాసంగా కొలువుదిరినారు. గ్రామాలలో నూతన సర్పంచుల ప్రమాణస్వీకరణలో మండల వ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొన్న రీతిలో సంబరాలు చేసుకున్నారు. ఆయా గ్రామస్తులు తమ సర్పంచులను తమ ఉపసర్పంచ్ లను తమ తమ వార్డు మెంబర్లను మిఠాయిలతో పూలదండలతో శాలువాలతో ఘనంగా సత్కరించుకున్నారు. గ్రామస్తులు మరియు బంధువులు సర్పంచులకు ఉపసర్పంచ్ లకు వార్డు నంబర్లకు నూతన వస్త్రములు పెట్టుచు కానుకలు ఇచ్చుకొని తమ ఉత్సాహాన్ని వెలి బుచ్చారు. ఆయా గ్రామాల పేర్లు సర్పంచ్ల పేర్లు కటక్షాపురం షబానా అబ్దుల్ గపూర్, హౌస్ బుజుర్గ్ సయ్యద్ మౌలా, నీరుకుళ్ళ తడక నీరజ శ్రీనివాస్, పెంచికలపేట మందపల్లి మరియా ప్రసాద్, కామారం తోట లక్ష్మీ కుమారస్వామి ,చౌల్లపల్లి మోరే రాజేశ్వరరావు, ఆగ్రం పహాడ్ గంగుల మహేందర్, అక్కంపేట ముద్ధం సాంబయ్య, నాగయ్య పల్లి గుండాల క్రాంత్, లింగ మడుగుపల్లి నోముల నవీన్, పెద్దాపురం ఎలుకటి రవి, గుడెప్పాడు పరికి రమేష్ బాబు, కొత్తగట్టు కుమారి సవ్వడి శ్రీజ, మల్కపేట బుస్స పద్మ తదితరులు అట్టహాసంగా సర్పంచ్ సీట్లలో కొలువుదీరినారు. తల్లి సర్పంచ్ ,కుమారుడు ఉపసర్పంచ్ ఆత్మకూరు మండలం మల్కపేటలో సర్పంచ్ ఉప సర్పంచ్ పదవులు ఒకే కుటుంబానికి చెందిన వారిని వరించాయి. మల్కాపేట సర్పంచ్ గా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి బుస్స పద్మ ఘన విజయం సాధించారు .పద్మ కుమారుడు బుస్సా శివ వార్డు మెంబర్ గా గెలుపొంది ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు. గ్రామ సమగ్ర అభివృద్ధికి కష్టపడి పని చేస్తామని వారు తెలిపారు.



## ఘనంగా నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

- నెల్లుట్ల సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన నర్సింగ రామకృష్ణ
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- పాల్గొన్నా మాజీ జడ్పీటీసీ గుడి వంశిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్




లింగాలఘణపురం డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల పరిధిలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా, ఉప సర్పంచ్‌గా మరియు వార్డు సభ్యులుగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు ఈరోజు స్థానిక పంచాయతీ కార్యాలయంలో అత్యంత వైభవంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ , ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్ మరియు వార్డు సభ్యులు రాజ్యాంగబద్ధంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభ్యులు కడియం శ్రీహరి,హాజరై, నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ : రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేసేలా పాలకవర్గం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని నూతన పాలకవర్గానికి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు.

## నూతన సర్పంచులకు శుభాకాంక్షలు

- తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ రాష్ట్ర కన్వీనర్ నాగన్న బోయిన శ్రీనివాస్ యాదవ్



ఆత్మకూర్ డిసెంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సర్పంచులుగా, ఉపసర్పంచులుగా, వార్డు సభ్యులుగా గెలుపొందిన అభ్యర్థులకు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ రాష్ట్ర కన్వీనర్ నాగనబోయిన శ్రీనివాస్ యాదవ్ హార్థిక శు భాకాంక్షలు తెలిపారు. సోమవారం గ్రామపంచాయతీలలో నూతనంగా కొలువుదీరిన సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు భారత రాజ్యాంగ ఫలితంగా ప్రజలే పాలకులు, గ్రామ ప్రజల చేత గ్రామాల అభివృద్ధికి ప్రజాస్వామ్య పద్ధతిలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు అనే ఆయుధం ద్వారా ఎన్నికైన పాలకులు సమాజ నిర్మాణం గ్రామాల అభివృద్ధికి ముడిపడి ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం అందరూ నిస్వార్ధంగా కృషి చేయాలని కోరారు. ఓటమి పాలైన అభ్యర్థులు నిరాశ పడకుండా ఓటమిని గుణపాఠం గా తీసుకొని, నిరాశ పడకుండా పాజిటివ్గా తీసుకొని అందరూ కలిసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అట్టహాసంగా సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారోత్సవం

- గ్రామాలలో కొలువుదీరిన నూతన పాలకవర్గాలు
- గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సర్పంచులు పని చేయాలి
- పెద్దవంగర సర్పంచ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



పెద్దవంగర, డిసెంబర్ 22, (సూర్య న్యూస్): గ్రామాలలో పంచాయతీ నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. సోమవారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది పెద్దవంగర మండల కేంద్రంలోని పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరై నూతన సర్పంచ్ గా ఎన్నికైన ముద్దసాని పారిజాతం సురేష్, ఉప సర్పంచ్ అనపురం వినోద్, మరియు వార్డు సభ్యులందరినీ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం




ఉప్పరగూడెం నూతన సర్పంచ్ దుంపల శ్రీదేవి శ్యామ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సన్మానించారు. వద్దేకొత్తపల్లి, చిన్నవంగర గ్రామాలలో ఎంపీడీవో వేణుమాధవ్ నూతన పాలకవర్గాలకు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో నూతనంగా ఏర్పడిన పాలకవర్గాలు గ్రామాల అభివృద్ధికై పాటుపడాలని, గ్రామాలలో ఉన్నటువంటి ప్రతి సమస్య మీద అవగాహన పెంచుకొని అభివృద్దే లక్ష్యంగా అడుగులు వేయాలని, ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందించాలని కోరారు. ప్రజలకు నిత్యవసర తాగునీటి సమస్య అంతర్గత రహదారులు డ్రైనేజీ వ్యవస్థ పారిశుధ్యం వీధి దీపాలు విద్యా వైద్యం లాంటి వాటిపై ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణితదినోత్సవ వేడుక



గూడూరు డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య ): గుండెంగ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం రోజున శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గుండెంగా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం రాజు అధ్యక్షతన విద్యార్థులచే నిర్వహించబడు గణిత ప్రదర్శన ను మండల విద్యాధికారి జే.రవి కుమార్ ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బోడ రాజమ్మ పాల్గొని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ బోడ రాజమ్మ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంతో మంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మీరు కూడా చదువులో రాణించి సత్ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు గ్రామానికి పేరు తేవాలని తెలియజేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ ఉప సర్పంచ్ లను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో సన్మానించారు అనంతరం మండల విద్యాధికారి రవి కుమార్ మాట్లాడుతూ గణితానికి వన్నెతెచ్చిన మహానుభావులలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ఒకరిని, భారతదేశ గణిత మేధావులలో ఆయన అగ్రస్థానంలో నిలుస్తారని ఆయన స్ఫూర్తితో విద్యార్థిని విద్యార్థులు గణితం పట్ల మక్కువ పెంచుకొని సులభంగా సమస్యలను సాధించుటకు కృషి చేయాలని పాఠశాలలో గణిత దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో గణితం పట్ల భయాందోళనలు దూరమై ఆసక్తి పెంపొందించడానికి ఆస్కారం కలుగుతుందని, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో. గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు బోడ కిషన్ తండ్రి కీర్తిశేషులు రాందాన్ జ్ఞాపకార్థం గణిత దినోత్సవ వేడుకలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డు బహుకరించడమే కాక విద్యార్థులందరికీ పండ్లను పంపిణీ చేశారు. ఏ పీ సి అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు పాఠశాల ఉపాధ్యాయ బృందం అనిల్, సువర్ణ, రమేష్, ఉష, బీర్బల్ తండా ప్రధానోపాధ్యాయులు రవిచంద్ర, సి అర్ పి రవికుమార్ లు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ పార్టీ నుండి బానోత్ రాంకోటి సస్పెండ్

దేవరుప్పుల డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని ధరావత్ తండా గ్రామం గోప్యానాయక్ తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బానోత్ రాంకోటి డిసెంబర్ 17వ తేదీ జరిగిన మూడో విడత స్థానిక సంస్థ ఎన్నికలలో ధరావత్ తండా బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసి ఓడిపోవడానికి గల కారకుడైనాడని బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, కార్యదర్శి పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంకోటి బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తూ వెన్నుపోటు రాజకీయాలు చేస్తూ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడని అందుకే పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని, బానోత్ రాంకోటికి బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

# గ్రామ పాలకులకు ఘన సన్మానం



నెల్లికుదురు డిసెంబర్ 22 మేజర్ న్యూస్(సూర్య) డిసెంబర్ 11న జరిగిన ఎన్నికల్లో నైనాలగ్రామంలో స్వామి వివేకానంద యూత్ఆధ్వర్యంలోసర్పంచ్ సంధ్య రమేష్ ,ఉప సర్పంచ్,ఆరవ వార్డు సభ్యుడు,ఏడవ వార్డు సభ్యులకుసోమవారం ప్రమాణ స్వీకార అనంతరం శాలువా కప్పి సత్కరించారు. అనంతరం యూత్ అధ్యక్షులుదాసరి సతీష్ మాట్లాడుతూ మాలో ఒకడైన వివేకానంద యూత్ సభ్యుడు ఆకుల వెంకటేష్ ఏడవ వార్డు లో అభ్యర్థిగా నిలబడి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా యూత్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగిందనిఅన్నారు. వెంకటేష్ గ్రామ వార్డ్ మెంబర్ గా ఎన్నికవడం మాకు చాలాగర్వకారణంగా ఉందని, గ్రామంలో అన్ని కార్యక్రమాల్లో పాల్గొని గ్రామ అభివృద్ధిలో తన వంతు సహకారం అందించి అభివృద్ధి చేయాలని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోయూత్ సభ్యులు ఆకులఅనిల్,కేక్కెర్ల సంతోష్,అనిల్, దాసరి కుమార్, పెరుమాండ్ల ప్రశాంత్, ఆకుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో యశ్వంతపూర్ ఉప సర్పంచ్ కు సన్మానం





లింగాలఘనపురం డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : యశ్వంతపూర్ గ్రామ ఉప సర్పంచ్ గా ఎన్నికైన మొండిముక్కుల ప్రకాష్ నీ జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్ను కార్తీక్, బోట్ల మహేష్,అసర్ల సుభాష్, తుంగ కౌశిక్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేట మండల 24 గ్రామాల సర్పంచ్‌లు

# ఉపసర్పంచులు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం



శాయంపేట, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంతో పాటు 23 గ్రామపంచాయతీలలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులను సోమవారం అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రమాణ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అధికారులు అన్ని చర్యలు చేపట్టారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు పత్తిపాక, జోగంపల్లె, పెద్ద కోడెపాక గ్రామాలలో పాల్గొని సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశారని విధంగా పాలకవర్గం నిత్యం పనిచేయాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను, త్రాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్య మరియు ఆరోగ్య రంగాల్లో ప్రజా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కార్యవర్గానికి హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకతతో పాలన సాగించాలని నూతన సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులకు సూచించారు. ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిన కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ పరిధిలోని అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.






# ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

- కొడకండ్ల గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకి తీసుకుపోతా
- కొడకండ్ల గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



కొడకండ్ల,డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య)

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.కొడకండ్ల గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై, పార్టీ బలపరిచిన అభ్యర్థిపై ఉంచిన విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన దూలం మమత సతీష్ గ్రామాభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. సర్పంచ్ పదవి అధికారానికి కాదు, సేవకు సంబంధించినదని, గ్రామ ప్రజల సమస్యలను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, విద్యా-వైద్య సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. మహిళా సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన దూలం మమత సతీష్ మహిళలకు ఆదర్శంగా నిలిచి, మహిళా సాధికారతకు మరింత ఊతమివ్వాలని ఆకాంక్షించారు.అలాగే గ్రామంలో ఐక్యత, సమైక్యతతో ముందుకు సాగుతూ, పార్టీ భేదాలు పక్కనపెట్టి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పాలన సాగించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికే కట్టుబడి ఉందని, గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు, అధి కారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## నూతన సర్పంచ్ ఘన సన్మానం



దంతాలపల్లి,డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామ నూతన సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ - అనిల్ దంపతులను గ్రామ నాయకుడు గంధసిరి లక్ష్మణ్ శాలువాతో ఘనంగా సన్మానించాడు.ఈ సందర్భంగా సర్పంచ్ సాయిదుర్గ మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు,నాయకులకు,కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటుపడుతామని అన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ దైద ఉప్పలయ్య, మడుపు రామాచారి, గుడికందుల యాకయ్య,రాచకొండ రామ్మూర్తి, కొలనుపాక వీరస్వామి,మంగి సంపత్, గంధసిరి రాములు,వల్లపు రాజు, వల్లపు రవి,కోటేష్,మహేష్,కోట యాకయ్య,మాణిక్యం,యాసారపు వెంకటయ్య,కామ పరమేష్ పాల్గొన్నారు.

## నీరుకుళ్ళ సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించిన రఘు

- యువకులు రాజ్యాధికారం దిశగా పయనించి అందరూ పరిపాలకులుగా ఎదగాలి
- ఆత్మకూరు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నద్దునూరి రఘు









ఆత్మకూరు డిసెంబరు 22, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఆత్మకూరు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నద్దునూరి రఘు ఘనంగా సన్మానించారు. ఈరోజు గ్రామ సర్పంచ్ గా తడక నీరజ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గా కిన్నెర ప్రైమ్ చంద్ మరియు వార్డు సభ్యులు అర్షం ధరణి రాజు,అర్షం రామకృష్ణ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ యువకులు రాజకీయాలలో ప్రవేశించి పరిపాలకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాగర్, ప్రశాంత్, జితేందర్ ,ప్రశాంత్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# పల్లె పునాదుల మీదే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంటది

- గ్రామాలను ఆదర్శం గా తీర్చిదిద్దడమే మా ముందున్న ప్రధాన లక్ష్యం
- అభివృద్ధితో మమేకం అవ్వడమే సర్పంచుల ముందు ఉన్న లక్ష్యం
- ప్రమాణస్వీకార సభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- మండల వ్యాప్తంగా కొలువు దీరిన సర్పంచులు









కొడకండ్ల,డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) కొడకండ్ల,మండలంలో నూతన సర్పంచ్‌లు మరియు పాలకవర్గాల సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాల్లో పాల్గొని, ప్రజల చేత ఎన్నుకోబడ్డ నూతన ప్రజాప్రతినిధులను హృదయపూర్వకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్‌లు, పాలకవర్గాల సభ్యులు గ్రామాభివృద్ధిని ధ్యేయంగా తీసుకొని, ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని సూచించారు. గ్రామాల పురోగతి రాష్ట్రాభివృద్ధికి పునాది అని, పల్లెలు బాగుపడితేనే రాష్ట్రం బాగుపడుతుందని ఆయన స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చిందని యశస్వినిఅన్నారు. ప్రజల సొమ్మును దోచుకొని, అధికారాన్ని ఆసరాగా చేసుకొని కేసీఆర్ కుటుంబాలు వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నాయని, కానీ సామాన్య ప్రజలకు మాత్రం తీరని అన్యాయం జరిగిందని అన్నారు. అలాగే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉపాధి అవకాశాలు, నిరుద్యోగులకు ఉద్యోగ భరోసా, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ–అభివృద్ధి పథకాలు అమలవుతూ ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతున్నాయని, ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి అధికారాన్ని కైవసం చేసుకున్నవారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హెచ్చరించారు. అవకాశం వచ్చిన ప్రతిసారీ, కొడకండ్ల మండలం లోని అభివృద్ధికి తన వంతు సహకారం అందించానని, భవిష్యత్తులో కూడా గ్రామాల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వివిధ గ్రామల సర్పంచ్ లు బోడోనికుంట తండా సర్పంచ్ గా వాంకుడోత్ రవి, పెదబాయితండా వాంకుడోత్ రవీందర్, సీఎం తండా తుకారాం,మొండ్రాయి గునిగంటి వెంకన్న,గిర్నితండా సుదీర్, ఏడునుత్తుల మురారి శెట్టి ఉమా, రామన్నగూడెంయాకూబ్,లక్ష్మక్క పెల్లి పరుశురాములు, ఐక్యతండ సర్పంచ్ గా బొందమ్మ,రంగాపురం సర్పంచ్, రేగుల సర్పంచ్, జీవి తండా సర్పంచ్, పోలకొండ,వివిధ గ్రామాల గ్రామాల ఉప్ప సర్పంచ్ లు వార్డు సభ్యులకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ,మీ గ్రామాల అభివృద్ధే మీ కర్తవ్యం. ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా పనిచేయండి. మీ సమస్యల పరిష్కారానికి నేను ఎప్పుడూ మీ వెంటనే ఉంటానాని వారికి భరోసా కల్పించారు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల విశ్వాసానికి మీ కృతజ్ఞతలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతుందని,కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



## ఎమ్మార్వో ఎంపీడీవో ఎస్సైలనుమర్యాదపూర్వకంగా కలిసిన జామతండ సర్పంచ్ సోమన్న



నెల్లికుదురు డిసెంబర్ 22 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని జామ తండా నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన వెంటనే మండల కేంద్రంలోనితహసిల్దార్ చందా నరేష్,ఎంపీడీవో సింగారపు కుమార్,ఎస్సై చిర్ర రమేష్ బాబు లను విడివిడిగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించి, మిఠాయిలు తినిపించారు. అనంతరం సర్పంచ్ సోమన్న మాట్లాడుతూగ్రామ అభివృద్ధిలో మీతో పాటుగా మేము ఉంటామని మాకు మీరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ సంజీవ్ కుమార్,వార్డు సభ్యులు రాజన్,వినోద్,సుమన్, నాయకులు బొజ్జ్య,సుక్య,బీమా,రాజేశ్వర్, నరేష్, రమేష్, విజయ్,వెంకన్న, దయాకర్, సుమన్, బిక్షపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన గ్రామ పంచాయతీల పాలకవర్గాలు

కొత్తగూడ డిసెంబర్ 22(మేజర్ న్యూస్ (సూర్య ) కొత్తగూడ మండలంలోని 24 గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీల పాలకవర్గాలు కొలువుదీరాయి. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో వార్డు సభ్యులు, సర్పంచ్, ఉప సర్పంచ్‌లు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రత్యేక అధికారులు నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపి, గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. దింతో గ్రామ పంచాయతీలు కొత్తకళనుసంతరించుకున్నాయి. సర్పంచులు గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేల కృషి చేస్తామన్నారు. పలువురు సర్పంచులు మాట్లాడుతూ గ్రామాన్ని అందరి సహకారంతో ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలలోని ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకుల పంపిణీ



లింగాలఘణపురం డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల కేంద్రంలో క్రీస్తు శేషులు గట్టగల్ల యాదయ్య మాజీ సర్పంచ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఒంటరి నిరుపేద మహిళలు దండు లచ్చమ్మ, బోయిని రాములమ్మ కు నిత్యవసర సరుకులను అందజేసిన వారికుమారుడు శ్రీహరి,ఈ కార్యక్రమంలో గ్రామయువత పాల్గొన్నారు.

## నూతన సర్పంచిని సన్మానించిన తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్లా నారాయణరెడ్డి





కొత్తగూడ డిసెంబర్ 22 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని పోగుళ్లపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన నూనావత్ ఈర్య ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి.

# ఈర్య అనే నేను...

## - పోగుళ్ళపల్లి లో సర్పంచ్,వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం







కొత్తగూడ డిసెంబర్ 22 (మేజర్ న్యూస్ (సూర్య) ఈర్య అనే నేను గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన నేను శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగానికి నిజమైన విధేయత కలిగి ఉంటానని,భారత దేశ సార్వభౌమత్వం,ఏకత్వాన్ని కాపాడుతానని, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 దాని కింద రూపొందించిన నియమాల ప్రకారం నా విధులు,బాధ్యతలను భయము, పక్షపాతము లేకుండా నిష్టతో నిజాయితీతో నిర్వహిస్తానని ప్రమాణం చేస్తున్నా..అంటూ పోగుళ్ళ పల్లి గ్రామ సర్పంచ్ నూనావత్ ఈర్య ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము ప్రజల కు అందుబాటులో ఉంటూ అభివృద్ధిలో ముందుంటామని చెప్పారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తామని, మంత్రి సీతక్క సహకారంతో గ్రామానికి ప్రత్యేక నిధులు తీసుకొస్తానని పేర్కొన్నారు. అవసరం అయితే సొంత నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి కేటాయిస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,ప్రత్యేక అధికారి సాయిరాం, పంచాయతీ కార్యదర్శి, కళ్యాణి, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కొలువుదీరిన నూతన సర్పంచులు







స్టేషన్ ఘనపూర్,డిసెంబర్ 22,మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని గ్రామాల్లో నూతన సర్పంచులు కొలువుదీరారు.ఈ సందర్భంగా సోమవారం నమిలిగొండ గ్రామంలో నూతన సర్పంచ్ పురుమాని కోమల ఐలోని,ఉపసర్పంచ్ మోటం రామకృష్ణ,వార్డు సభ్యులు,పాముునూరులో సర్పంచ్ పోలేపెల్లి సంపత్ రెడ్డి,ఉపసర్పంచ్ తాల్లాపల్లి జయ కొత్తపల్లిలో సర్పంచ్ ముక్కెర స్వరూప రవికుమార్ యాదవ్,ఉపసర్పంచ్ గోవింద్ ఇసాక్, తాటికొండలో సర్పంచ్ మారపాక సుజన శ్రీనివాస్,ఉపసర్పంచ్ ఎడమ కట్టమల్లు, జిట్టేగూడెంలో సర్పంచ్ బానోత్ బాలునాయక్ నాయక్,ఉపసర్పంక్ నునావత్ రజిత రవీందర్,తానేదార్ పల్లిలో సర్పంచ్ మంతెన హరిత ఇంద్రసేనా రెడ్డి,ఉపసర్పంచ్ గాదె శాంత భాస్కర్,విశ్వనాధ పురంలో సర్పంచ్ గుర్రపు యాదమ్మ ఎల్లయ్య,ఉపసర్పంచ్ దాసి శ్రీకాంత్,చంద్రు తండాలో భూక్య అరుణ రామ్ సింగ్,ఉపసర్పంచ్ నునావత్ లచ్చిరామ్ నాయక్,ఇప్పగూడెంలో మందపురం రాణి అనిల్ గౌడ్,ఉప సర్పంచ్ లింగనబోయిన రాజు, రంగరాయగూడెంలో సర్పంచ్ జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,ఉపసర్పంచ్ మునిగే నర్సయ్య,కోమటి గూడెంలో సర్పంచ్ పనికర సోమయ్య,ఉప సర్పంచ్ బోయిని రవి ఆయా గ్రామాల నూతన వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

# గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటా

## - దామరవంచ సర్పంచ్ సనప సుజాత సుదర్శన్





గూడూరు డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య ): గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని దామరంచ సర్పంచ్ సన్న సుజాత సుదర్శన్ అన్నారు సోమవారం రోజున నూతన సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో భాగంగా దామరవంచ గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ వీరస్వామి సర్పంచ్ సుజాత ఉపసర్పంచ్ కందిక ట్ల ఉపేందర్ 10 మంది వార్డు సభ్యుల ను ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం సర్పంచ్ సుజాత సుదర్శన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అండతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సనప సుదర్శన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార వారోత్సవాలు



తరిగొప్పుల డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య పప్పు దినుసులు మరియు ఆకుకూరలోనే మంచి విటమిన్లు ఉంటాయని ఎంఈఓ జానకి అన్నారు జెడ్ పి ఎస్ ఎస్ గర్ల్స్ పాఠశాలలో పౌష్టిక ఆహార వారోత్సవాల్లో భాగంగా సోమవారం రోజున విద్యార్థులు వివిధ రకాల పౌష్టిక ఆహారాలు వండుకొని పాఠశాల ఆవరణంలో ప్రదర్శించారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ కూరగాయలు ఆకుకూరలు పప్పు దినుసులు ప్రోటీన్స్ కార్బోహైడ్ కొవ్వు పదార్థాలు విటమిన్లు ఉంటాయని వారూ తెలిపారు విద్యార్థులు వండిన ఆహార పదార్థాలను రుచి చూసి విద్యార్థులను ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో అనిత కుమారి కృష్ణజ అరుణాదేవి బాల తెరిసా వసంత్ కుమార్ నాగార్జున్ లక్ష్మీ నరహరి శైలజ ఉన్నారు.

# సర్పంచ్ శిరీష్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ యువజన నాయకులు



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 22,మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని రంగరాయగూడెం గ్రామంలో నూతనంగా సర్పంచ్ గా జూలుకుంట్ల శిరీష్ రెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సోమవారం శిరీష్ రెడ్డిని,మార్కెట్ ఛైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డిని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జనీబాబా,సముద్రాల గ్రామ 3 వ వార్డు సభ్యుడు గుండె లక్ష్మణ్,ఎన్ఎస్ యు ఐ నాయకులు సృజన్, నీల అవినాష్,శ్రీకాంత్ లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వీబీజీ రామ్‌జీ బిల్లు పట్ల నిరసన




కేసముద్రం,డిసెంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును తొలగిస్తూ వీబీ జి రామ్ జి బిల్లు అమలులోకి తీసుకురావడం పట్ల ఎంసీపీఐ యు,ఏఐసీటీ యు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో రాములోరి గుడి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ కూలీల హక్కులను కాలరాసే నిబంధనలను వి బి జి రామ్ జి ద్వారా తీసుకువచ్చారని పేదలకు తీవ్ర నష్టం చేకూర్చే విధంగా రూపొందించారని, దీని మూలంగా పని కల్పించాలని అడిగే హక్కు లేకుండా పోతుందని అన్నారు. గ్రామీణ ప్రజల ఉపాధి కూడా దెబ్బ తీస్తుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభు త్వము ఉపాధిని 125 రోజులకు పెంచినామని చెబుతూనే ఆర్థిక భారాన్ని రాష్ట్రాలపై మోపడం ఎంతవరకు సమంజ సమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా భవిష్యత్తును నాశనం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు గ్రామీణ ప్రజల ఉపాధిని కూడా దెబ్బతీస్తుందని కంచ వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని,వి బి జి రామ్ జీ 2005 బిల్లు ను రద్దు చేయాలని, లేని యెడల భవిష్యత్తులో పోరాటాలు చేపడతామని కంచ వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో పలుస సంపత్, కంచ మల్లయ్య, సకినాల నరేష్,నూకల యాకయ్య,ఎసల్ల ఐలయ్య, మరుపాల యాకయ్య, గంట చిన్న వీరయ్య,కుండే బీరయ్య, మెండే యాక స్వామి, అంకిరెడ్డి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



కేసముద్రం,డిసెంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు బి. రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గణితం పైన ఆసక్తిని పెంపొందించు కోవాలని,విద్యార్థి జీవితంలో గణితమనేది ఒక ముఖ్యమైన విషయమని,జీవితంలో ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునేం తవరకు మనం గణితం తోనే జీవనం కొనసా గిస్తామని,వ్యక్తి యొక్క భవిష్యత్తు జీవితాన్ని నిర్ణయించేది గణితమే అని,విద్యార్థులు గణితంలో ఎక్కువ మార్కులు సంపాదించు కునేలా కృషి చేయాలని అన్నారు. గణిత దినోత్సవం సందర్భంగా రామానుజన్ 1729 నెంబర్ ప్రత్యేక తెలుపుతూ ఆ నెంబర్ ఆకారంలో విద్యార్థులు కూర్చోగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాలలో క్విజ్ కాంపిటీషన్,రంగోలి, పోటీలు ఉపన్యాస పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ఏ మధు, రావుల యాదగిరి,బి. మదన్మోహన్,ముదిగిరి సదయ్య, శ్రీనివాస్, కృష్ణవేణి,శ్రీనివాసులు, సురేష్,లక్ష్మి కుమారి, శ్రీవిద్య ,సత్యనారాయణ, జ్యోతి ,రాజేందర్, శ్రీనివాస్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలి..
### – స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రాజశేఖర్



కేసముద్రం,డిసెంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులు గా తీర్చిదిద్దాలని కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ అన్నారు. సోమవారం కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్ నందు తాళ్లపూస పెల్లి, కల్వల, కేసముద్రం విలేజ్ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ సమావేశము కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, అసిస్టెంట్ సెక్రటరి కుర్న హరినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ వెలమల భాస్కర్ ఎఫ్ ఎల్ ఎన్ ఫౌండేషన్, లెర్నింగ్ స్టడీ ,మూడో తరగతి విద్యార్థులకు యాక్షన్ ప్లాన్, మాక్ టెస్ట్ ప్రశ్నల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులచే బేస్ లైన్ ,మిడ్ లైన్ పరీక్ష ఫలితాలు సమీక్షించారు. కేసముద్రం విలేజ్ పాఠశాలకు చెందిన సారంగపాణి 5వ తరగతి విద్యార్థులకు మాదిరి పాఠం బోధించారు. అదేవిధంగా రానున్న నెలలో నిర్వహించనున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ సైతం తయారు చేశారు. ఈ సమావేశంలో ఆయా స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గూడూరు గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతాం
### గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్



గూడూరు డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య ): గూడూరు గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతామని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సునీత –కొమ్మలు నాయక్ అన్నారు సోమవారం రోజున నూతన సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకార మహోత్సవానికి విచ్చేసిన స్పెషలాఫీసర్ తాసిల్దార్ నాగ భవాని సర్పంచ్ వాంకుడోత్





సునీత ఉప సర్పంచ్ చంటి స్వామి గ్రామపంచాయతీ పరిధిలోని 14 మంది వార్డు మెంబర్లను ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ నాగ భవాని మాట్లాడుతూ బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ పంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలోని ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తూ గ్రామంలో నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటూ గ్రామ పారిశుద్ధ్య విద్య వైద్యం సంబంధించిన సమస్యలపై దృష్టి సారిస్తూ న్యాయబద్ధమైన పరిపాలన చేయాలని సూచించారు అనంతరం సర్పంచ్ సునీత కొమ్మాల నాయక్ మాట్లాడుతూ గూడూరు గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని మొదటగా గ్రామంలోని కోతుల సమస్య రోడ్ల సమస్యను సత్వరంగా పరిష్కరిస్తామని గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా నా ఇంటి తలుపు తట్టండి అని తమకు ఈ అవకాశాన్నిచ్చిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు, అనంతరం ఉప సర్పంచ్ చంటి స్వామి మాట్లాడుతూ గూడూరు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ గూడూరు గ్రామపంచాయతీని దత్తత తీసుకున్నారని ఎమ్మెల్యే గారి సహకారంతోగ్రామపంచాయతీని జిల్లాలోని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొమ్మాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి మైనార్టీ జిల్లా నాయకులు ఎండి రసూల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా
### – దుబ్బ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ బాలాజీ






గూడూరు డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): దుబ్బ తండ గ్రామఅభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ ధరావత్ బాలాజీ అన్నారు సోమవారం రోజున నూతన సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమంలో భాగంగా దుబ్బ తండ గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ కోమల మేడం సర్పంచ్ ధరావత్ బాలాజీ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లను ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం సర్పంచ్ ధరావత్ బాలాజీ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సహకారంతో గ్రామంలోని ముఖ్యంగా నీరు రోడ్ల సమస్యలను పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని ఆయన అన్నారు.

## ఆర్ యు బి కి అడ్డంగా పోసిన మట్టిని తొలగించాలి
### – సిపిఐ డిమాండ్..



కేసముద్రం,డిసెంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): ఆర్ యు బి కి అడ్డంగా పోసిన మట్టిని తొలగించాలని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ కేసముద్రం మండల కేంద్రానికి చుట్టుపక్క గ్రామాలతో పాటు చుట్టూ ఉన్న మండలాల నుంచి ప్రజలు వస్తూ పోతుంటారని అన్నారు. తెలంగాణ అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ సెంటర్ కు, అంబేద్కర్ సెంటర్ నుండి అమరవీరుల స్థూపం కు వెళ్లాలన్న ఆర్యుబినే ప్రధాన ద్వారం అని,అట్టి ఆర్ యు బి కి అమర వీరుల స్తూపం వైపు అడ్డంగా ఎవరు వెళ్లకుండా మట్టి పోయడం వలన ప్రయాణికులు చాలా ఇబ్బందికి గురవు తున్నారని అన్నారు. పాదాచారులు, వృద్ధులు, వికలాంగులు, సామాన్య ప్రజలు రైల్వే ప్లాట్ ఫామ్ పై రైలు ఆగినచో అటు నుంచి ఇటు, ఇటు నుంచి అటు దాటాలంటే నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనా దారులైతే దాదాపు 6 కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాల్సి వస్తుందన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చొరవ చూపి ప్రయాణికులక సౌకర్యార్థం, అంతరాయం లేకుండా రాకపోకలు నడిచేందుకు, అడ్డంగా పోసిన మట్టిని తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయిచరణ్ ,షేక్ ఇమామ్ అలీ జూకంటి ,రవి, దళ్వాయి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.